



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 103 | కర్నూలు | గురువారం 08 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi





# 'ఆపరేషన్ సిందూర్'కు అభినందనల వెల్లువ

పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారతదేశం మెరుపు దాడులు చేసింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేసింది. పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడులు చేశాయి. 9 పాక్ ఉగ్రస్థావరాలను భారత బలగాలు ధ్వంసం చేశాయి. 4 జైషే మహ్మద్, 3 లష్కరే తొయిబా ఉగ్రస్థావరాలపై ఈ దాడులు జరిగాయి. రెండు హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ దాడులు చేశాయి. కోట్లీ, బహ్వాల్‌పూర్, మురిడ్కే, ముజఫరాబాద్‌లో దాడులు చేసింది. చాక్ అమ్రు, గుల్పూర్, భీంబర్, సియాల్‌కోట్‌పై దాడులు చేసింది.

**'ఆపరేషన్ సిందూర్'కు సీఎం చంద్రబాబు మద్దతు...**'ఆపరేషన్ సిందూర్'కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్'కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్దతు ప్రకటించారు. జైహింద్ అంటూ ఎక్స్‌లో ఏపీ సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. జైహింద్.. జైహింద్‌కీ సేనా అని ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

**కేంద్రమంత్రులు ఏమన్నారంటే...**'భారత్ మాతాకీ జై' అంటూ ఎక్స్‌లో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. భారత్ మాతాకీ జై అంటూ కేంద్రమంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. భారత్ మాతాకీ జై.. జైహింద్ అంటూ ఎక్స్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పోస్ట్ చేశారు. పాక్ మూల్యం చెల్లించుకోక తప్పదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. మేరా భారత్ మహాన్.. జైహింద్ అని బండి సంజయ్ ట్వీట్ చేశారు. జీరో టోలరెన్స్‌ఫర్ టెర్రరిజం భారత్ మాతాకీ జై అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు మద్దతు పలికారు.

**ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం: రఘురామ కృష్ణరాజు**ఆపరేషన్ సింధూర్ చరిత్రాత్మకమని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిన భారత సైన్యానికి, ప్రధానమంత్రి నరేంద్రమోదీకి రఘురామ కృష్ణరాజు అభినందనలు తెలిపారు.

**ఉగ్రవాదంపై భారత్ పోరాడాలి: సీపీఐ నారాయణ**

ఉగ్రవాద శిబిరాలపై దాడుల నేపథ్యంలో సీపీఐ సీనియర్ నేత నారాయణ స్పందించారు. ఉగ్రవాదంపై భారత్, పాకిస్తాన్ ఉమ్మడిగా పోరాడాలని అన్నారు. టెర్రరిజం వల్ల పాక్తిసాన్ కూడా అంతర్గతంగా నష్టపోతోందని



చెప్పారు. టెర్రరిజంపై పోరాడాల్సిన బాధ్యత ఇండియాకు ఉందని తెలిపారు. అయితే పాకిస్తాన్‌తో యుద్ధం కంటే ఉగ్రవాదంపై యుద్ధం ముఖ్యమని అన్నారు. పాకిస్తాన్, ఇండియా మధ్య యుద్ధం వల్ల ఉగ్రవాదులు మరింత బలపడతారని నారాయణ చెప్పారు.

**పాక్ ఉగ్రవాదులకు భారత్ సైన్యం గట్టిగా బుద్ధి చెప్పింది: మంత్రి అనగాని**

పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు భారత్ సైన్యం గట్టిగా బుద్ధి చెప్పిందని ఏపీ రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని అన్నారు. ఉగ్రవాదులను ఎక్కడ ఉన్నా ఏరివేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పిన మాటలు నిజమయ్యాయని చెప్పారు. 'మేరా భారత్ మహాన్... జైహింద్' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

## ప్రధాని మోడీని, భారత్ ను నాశనం చేస్తా: మసూద్ అజార్



పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు భారత ఆర్మీ.. పాక్ లోని ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో విరుచుకుపడింది. మంగళవారం అర్ధరాత్రి ఉగ్రస్థావరా లపై భారత సైన్యం బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉగ్రవాద సంస్థ జైష్-ఎ -మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మందితోపాటు నలుగురు సన్నిహితులు భారత ఆర్మీ దాడుల్లో ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ క్రమంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై మసూద్ అజార్ లేఖ విడుదల చేశాడు. భారత ప్రధాని మోడీ అన్ని రకాల యుద్ధ నియామాలు ఉల్లంఘించారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. "నాకు భయం లేదు.. నిరాశ లేదు.. విచారం లేదు. భారత్ పై ప్రతీకారం తీర్చుకుంటా. ప్రధాని మోడీని, భారత్ ను నాశనం చేస్తా" అంటూ లేఖలో పేర్కొన్నాడు.

## ఆయన ఉన్నంతవరకూ.. మన నేలపై గడ్డి మొక్క కూడా పీకలేరు..



పాకిస్థాన్ అండ చూసుకుని చెలరేగిపోతున్న ఉగ్రమూకలను మట్టుబెట్టడమే లక్ష్యంగా భారత సైన్యం తొలి అడుగేసింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా అర్ధరాత్రి వేళ దాయాది దేశంలోని 9 ఉగ్రస్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట నిర్వహించిన ఈ దాడులపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడాన్ని హర్షిస్తూ ఎక్స్ వేదికగా 54 సెకన్ల వీడియోను ఆయన పోస్ట్ చేశారు. 100 పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్..ఏపీ మంత్రి నారా లోకేష్ 'ఆపరేషన్ సిందూర్'పై స్పందించారు. అమరావతి పునఃప్రారంభోత్సవం సందర్భంగా తన ప్రసంగంలోని కొన్ని మాటలు, నరేంద్ర మోదీ ప్రసంగం, భారత సైన్యం ఉగ్రవాదులపై చేసిన దాడులకు సంబంధించిన దృశ్యాలతో కూడిన 54 సెకన్ల నిడివి గల ఓ వీడియోను ఎక్స్ లో షేర్ చేశారు.'మన నేల పై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్తాన్లకు సమాధానం చెప్పే మిస్సైల్ పేరు మోదీ' అని ట్యాగ్ చేశారు.

## ఉద్రిక్తతలను తగ్గించేందుకు మేం సిద్ధం: పాక్ రక్షణ మంత్రి ఆసిఫ్

ఇస్లామాబాద్: భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తలను తగ్గించేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉన్నట్లు ఆ దేశ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తెలిపారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి నుంచి బయటపడాలని భారత్ ఆశిస్తే, ఆ దిశగా చర్యలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో పాటు పీవోకే లోని ఉగ్ర స్థావరాలను భారత్ నేలమట్టం చేసిన తర్వాత ఖవాజా స్పందించారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పాకిస్థాన్ విద్వేషాన్ని ఉసి గొల్పదని, కానీ ఒకవేళ రెచ్చగొడితే మాత్రం బదులిస్తామని ఆయన అన్నారు. భారత్‌పై ఎటువంటి చర్యలు తీసుకోబమని గత రెండు వారాల నుంచి స్పష్టం చేస్తున్నామని , ఒకవేళ తమపై దాడి జరిగితే మాత్రం, ప్రతిస్పందిస్తామని ఆయన అన్నారు. ఒకవేళ ఇండియా వెనుకడుగు వేయాలని భావిస్తే, ప్రస్తుత పరిస్థితిని శాంతింప చేసేందుకు పూర్తిగా ప్రయత్నిస్తామన్నారు. రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిర్వహించే అంశం గురించి ఆయన స్పందించలేదు.

# సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, సీఎస్ లతో అమిత్ షా సమావేశం



న్యూఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్ షా సరిహద్దు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కొద్దిసేపటిక్రితం సమావేశం నిర్వహించారు. ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి జమ్మూ కాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్, జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఇలా ఉండగా, భారత ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. భవిష్యత్ లో తీసుకోబోతున్న చర్యలు, యుద్ధానికి సంబంధించిన కీలక సమాచారాన్ని ప్రధాని, రాష్ట్రపతికి వివరించినట్టు తెలుస్తోంది. ఇలా ఉండగా, రేపు మరోమారు అఖిలపక్షం భేటీ కాబోతోంది. యుద్ధం నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ గురించి, భవిష్యత్ లో తీసుకుంటున్న చర్యల గురించి ప్రభుత్వం విపక్షాలకు వివరించనుంది. ఆపరేషన్ సిందూర్ పై రేపు జరిగే అఖిలపక్ష సమావేశం చాలా కీలకం కానుంది. ఉదయం 11గం.లకు పార్లమెంటులో అఖిలపక్ష సమావేశం నిర్వహించనుంది కేంద్రం. ఈ భేటీలో ప్రధాని మోదీ కూడా పాల్గొనే అవకాశం కన్పిస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వివరాలు వెల్లడించారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో అఖిలపక్ష సమావేశం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ వివరాలు.. భారత్ పాక్ సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రత, సైనిక సన్నద్ధత తదితర విషయాలను అఖిలపక్ష నేతలకు కేంద్రం వివరించనుంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్.. పాకిస్థాన్ పై యుద్ధం చేస్తున్న నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలు వాయిదా వేసుకున్నారు. క్రొయేషియా, నెదర్లాండ్స్, నార్వే దేశాల పర్యటనను వాయిదా వేసుకున్నారని ప్రభుత్వ సీనియర్ అధికారి తెలిపారు. ఇండియా, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌పై దాడులు చేసిన కొన్ని గంటల తర్వాత ఈ ప్రకటన వచ్చింది.




శ్రీచక్ర



# సంపాదకీయం

## పాకిస్తాన్ కు భారత్ రిటర్న్ గిఫ్ట్..

పహల్గాం దాడి తర్వాత భారత్ ప్రతీకార చర్యకు పూనుకుంటుంది. ఈ దాడిలో అమాయకమైన భారత పౌరులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంతం చేసేలా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే భారత్ గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. అయితే ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న భారత్కు ఈ అర్ధరాత్రి యుద్ధం ప్రారంభించింది. విఆపరేషన్ సింధూర్' పేరుతో ప్రారంభించిన ఈ యుద్ధం లో భాగంగా ఉగ్రవాద శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. దీంతో చాలామంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే కవ్వింపు చర్యల్లో భాగంగా పాకిస్తాన్ సరిహద్దుల్లో కాల్పులకు తెగబడింది దాదాపు 12 రోజుల పాటు సంయమనం పాటించిన భారత్... ఆపరేషన్ సింధూర్ పేరిట పాక్ వెన్నులో వణుకు పుట్టించిందొ. అర్ధరాత్రి 1.44 గంటలకు పాక్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత్ ఆర్మీ. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆర్మీ చేపట్టిన ఈ వైమానిక దాడులతో దాయాది దేశం ఉక్కిరిబిక్కిరవు తోంది. అయితే ఈ స్ట్రైక్స్ కేవలం టీజర్ మాత్రమేనని.. ఇది 'ఆపరేషన్ సింధూర్' మొదటి దశ మాత్రమేనా.! త్వరలో మరిన్ని దాడులు ఉండొచ్చంటూ సైన్యం నుంచి సంకేతాలు అందుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక పాక్ టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్‌ల ధ్వంసంతో దేశమంతా సంబరాలు జరుపుకుంటున్నారు ప్రజలు. అటు పాకిస్తాన్, పీఓకేలోని టెర్రరిస్టుల స్థావరాలే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'పై మిత్ర దేశాలకు భారత్ సమాచారం అందించింది. దాడుల అనంతరం అమెరికా, యూకే, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ సహా.. పలు దేశాల ప్రతినిధులకు, సీనియర్ అధికారులతో మాట్లాడారు ఉన్నతాధికారులు. టెర్రర్ క్యాంప్‌లపై దాడికి కారణాల్ని వివరించారు. టెర్రరిజాన్ని అంతమొందించాలనే ఈ స్ట్రైక్స్ చేసినట్టు వివరించారు. ప్రక్ ప్రజలకు ఎలాంటి హాని జరగలేదని చెప్పారు. జమ్ము కాశ్మీర్లోని పహోల్గంలో ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రవాదులు ఆకస్మికంగా ఈ ప్రాంతానికి వచ్చి భారత పౌరులను నిర్దాక్షిణ్యంగా కాల్చివేశారు. అయితే ఇందులో మహిళలు విడిచిపెట్టి వారి భర్తలను కళ్లెదుటే కాల్చివేయడం కాల్చివేసింది. అంతేకాకుండా హిందువులు ఎవరు అని అడిగి మరీ చెప్పడం భారత్ ను దెబ్బ కొట్టడమే లక్ష్యమని అంటున్నారు. ఈ దాడి కేవలం కొందరిపై మాత్రమే కాదని యావత్ దేశంపై అని ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా అవసరమైతే యుద్ధం కూడా చేయాల్సి వస్తుందని ఇదివరకే చెప్పారు. అయితే తాజాగా ప్రారంభించిన యుద్ధానికి 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టారు. సింధూర్ అంటే కేవలం నామమాత్రమైన పేరు మాత్రమే కాదని, మహిళలు భర్తలకు ప్రతిరూపంగా నుదుటన కుంకుమను ధరిస్తారు. కానీ పహల్గాం లో మహిళలను విడిచిపెట్టి వారి భర్తలను చంపి వారి నుదుటన ఉన్న కుంకుమను చెరిపివేశారు. ఈ కుంకుమమరోసారి చెరిగిపోకుండా ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యమని? అందుకే ఈ ఆపరేషన్కు.. 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టినట్లు చెబుతున్నారు. ఉగ్రవాదులను అంత చేసి మహిళల గౌరవాన్ని నిలబెడతామని ఈ సందర్భంగా ఈ ఆపరేషన్కు ఈ పేరు పెట్టినట్లు చెబుతున్నారు. యితే భారత్, పాకిస్తాన్ మధ్య ప్రధానంగా ఉన్న నది సింధూ నది. ఈ నది నీళ్లను ఆపివేయడంతో అసలైన యుద్ధం మొదలైందని.. అందుకే దీనికి ఆపరేషన్ సింధూర్ అని పేరు పెట్టినట్లు మరి కొందరు అంటున్నారు. కానీ ముఖ్యంగా మహిళల కోసమే ఈ పేరును నిర్ణయించినట్లు మరి కొందరు అంటున్నారు. ఏది ఏమైనా 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రారంభమైన ఈ యుద్ధంలో భారత్ పై చేయి సాధిస్తుందని నమ్మ పలుకుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఉగ్రవాదులపై మిస్సైల్స్ దాడి చేసిన వీడియోలు బయటకు వచ్చాయి. ఉగ్రవాదుల జాడ తెలుసుకున్న ఆర్మీ ఆ శిబిరాలను కుప్ప కూల్చేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నాయి. అయితే ఈ సమయంలో పాక్ చేస్తున్న కాల్పులను కూడా తిట్టుకొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా 'ఆపరేషన్ సింధూర్' విజయవంతం కావాలని యావత్ భారతదేశం కోరుకుంటుంది. ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్ లోని అనేక ప్రదేశాలపై దాడి చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, ప్రజలకు ఇది జరగబోతుందని ముందే తెలుసునని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "ఓవల్ కార్యాలయంలోకి వెళ్తున్నప్పుడే మాకు ఈ విషయం తెలిసింది. గతంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ప్రజలకు ఏదో జరగబోతుందని తెలుసునని నేను అనుకుంటున్నాను. వారు చాలా కాలంగా పోరాడుతున్నారు. మీరు దీని గురించి ఆలోచిస్తే, వారు అనేక దశాబ్దాలు, శతాబ్దాలు గా పోరాడుతున్నారు. ఇది చాలా త్వరలోనే ముగుస్తుందని నేను ఆశిస్తున్నాను.""మాకు ఎటువంటి అంచనా లేదు' ఇంతలో, భారత సైన్యం యొక్క 'ఆపరేషన్ సిందూర్' గురించి జూ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాట్లాడుతూ, "దీని గురించి మాకు తెలుసు. అయితే, ప్రస్తుతానికి మాకు ఎటువంటి అంచనా లేదు. మారుతున్న పరిస్థితి పర్యవేక్షిస్తున్నాము." అని అన్నారు. భారత సైన్యం చర్యపై రక్షణ మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ, "ఒక నేపాలీతో సహా 26 మంది మరణానికి ప్రతీకారంగా, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై లక్ష్యంగా దాడులు జరిగాయి, సరిహద్దు ఉగ్రవాద ప్రణాళిక మూలాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ముఖ్యంగా, పాకిస్తాన్ సైనిక స్థావరం ఏదీ దెబ్బతినలేదు, ఇది భారతదేశం సంయమనంతో చేసిన దాడి.

# జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**76 సెంటర్లలో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు:జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**





కర్నూలు, మే.07 (శ్రీచక్ర): మే12 వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను76 సెంటర్లలో పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ముందస్తు ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మే12 వ తేది నుండి 20 వ తేది వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ నప్లమెంటరీ వరీక్షలను76 సెంటర్లలో వకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. మొదటి సంవత్సరం నిర్వహించే ఇంటర్మీడియట్ వబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు 15501 మంది జనరల్ విద్యార్థులు, 791 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం 16292 మంది విద్యార్థులు 52 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారని,2 వ సంవత్సరానికి సంబంధించి 4437 మంది జనరల్ విద్యార్థులు, 595 మంది ఒకేషనల్ కోర్సు కు సంబంధించిన విద్యార్థులు మొత్తం రెండో సంవత్సరానికి 5032 అంది విద్యార్థులు 24 సెంటర్లలో పరీక్షలు వ్రాస్తున్నారన్నారు, ఈ పరీక్షల నిర్వహణకు ఆయా శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.. ప్రశ్న పత్రాలను ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందని, ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాల వద్దకు ఎస్కార్ట్ తో తీసుకొని వెళ్లాలని, ఉదయం పరీక్షల నిర్వహణ అనంతరం ఎస్కార్ట్ తో పోస్ట్ ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి పోస్టల్ ద్వారా పంపించవలసి ఉంటుందన్నారు, సాయంకాలం నిర్వహించిన పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్ల నందు భద్రపరిచి మరుసటి దినము ఆ పరీక్ష పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు ఎస్కార్ట్ తో తీసుకువెళ్లాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారుల ను ఆదేశించారు. మున్సిపాలిటీ వారు పరిష కేంద్రాల వద్ద త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని జాయింట్ కలెక్టర్ మున్సిపాలిటీ వారిని ఆదేశించారు. జిల్లా పంచాయతీ వారు. రూరల్ ప్రాంతంలో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రం ఉండేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డిపిఓ కార్యాలయం సిబ్బందిని ఆదేశించారు. విద్యాశాఖ వారు పరీక్షల సమయంలో ఆర్ఐఓ సమన్వయంతో ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యేలా చూడాలని, పరీక్ష కేంద్రాల నిర్వహణలో ఫ్లేయింగ్ స్క్వాడ్ నందు ఇద్దరు రెవిన్యూ అధికారులు ఉండేలా చూడాలని అన్నారు. లేబర్ డిపార్ట్మెంట్ వారు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్ లను క్లోజ్ చేయించాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ వారు విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్సులు ఆ రూట్లో తిరిగేలా చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ ఎస్ ఎస్ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచుకొని ఆశా వర్కర్లను కూడా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పరీక్ష కేంద్రాల నుండి వచ్చినటువంటి పత్రాలను జాగ్రత్తగా పోస్ట్ చేసేలా చూడాలన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ వారు పరీక్ష కేంద్రాల లో విద్యుత్ అంతరాయం కలవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. డివిఈవో వారు ఆర్ఐవోవారి సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించు కునేలా చూడాలన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతోవిధులునిర్వహించిపరీక్షలనుపకడ్బందీగా విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డివిఈఓ సురేష్ బాబు, జడ్పీ సీఈవో నాసరా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి శాంతి కల, ఏపీ ఎస్పీడీసీఎల్, లేబర్ డిపార్ట్మెంట్, ఏపీఎస్ఆర్టీసీ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొండా రెడ్డి బురుజు దగ్గర మాక్ డ్రిల్ నిర్వహణ






కర్నూలు ,మే 7 (శ్రీచక్ర): కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణ కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టారు. బుధవారం సాయంకాలం జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా సూచనల మేరకు 4 గంటలకు కర్నూలు కొండారెడ్డి బురుజు దగ్గర అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను అధికారులు నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ద్వారా జారీ చేసిన ఎస్ ఓ పీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ చేసే ముందు ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ముందుగా వారికి సమాచారం అందించారు. ముందుగా కొండారెడ్డి బురుజు పరిసరాలు అనౌన్స్మెంట్ ద్వారా ప్రజలకు వివరించి సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రదేశంలోకి వెళ్లే విధంగా సూచనలు ఇచ్చి చైతన్య పరిచారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రక్క దేశంతో ఉన్న ఉద్రిక్తల నేపథ్యంలో అత్యవసర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ప్రాణాలను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రభుత్వం ఆదేశాలు పాటించవలసిందిగా సూచించారు. ఈ పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలను డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనుపమ ,అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి పాల్గొని పలు సూచనలు చేశారు. కర్నూలు పట్టణ 1ఁ2 సిఐ లు రామయ్య నాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ లు ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు మరియు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ మాక్ డ్రిల్ నందు కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ బాలరాజు (నంద్యాల ), డి పి ఎం అనుపమ, ఏపీ ఎస్ డి ఆర్ ఫ్ డీఎస్పీ సుధాకర్ రెడ్డి వారి సిబ్బంది, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, కర్నూలు అర్బన్ తాసిల్దార్ వెంకటలక్ష్మి , కర్నూలు పట్టణ 1ఁ2 సిఐ లు రామానాయుడు , రాజారావు , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్, ఎన్సిసి క్యాడేట్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది , సచివాలయల సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**ఆర్వో, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



కర్నూలు, మే 7 (శ్రీచక్ర): కర్నూలు నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు, జాబితా నవీకరణకు రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ..కొత్తఓటరునమోదు,మార్పుచేర్పులు, తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిందని, దీనిని సక్రమంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఎవరైనా చిరునామా, పోలింగ్ బూత్ మార్పు, చనిపోయిన వ్యక్తుల ఓటరు తొలగింపునకు స్థానిక బియల్వోను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపుకమిషనర్ఆర్జీవికృష్ణ, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో మాక్ డ్రిల్ కార్యక్రమం

మంత్రాలయం,మే7,(శ్రీచక్ర):మండలకేంద్రమైన మంత్రాలయంలో మంత్రాలయం తహశీల్దార్ రవి , సిఐ ,రామానుజులు , కోసిగిసిఐ మంజునాథ్,ఎమ్మిగనూరు అగ్నిమాపక అధికారి రామాంజినేయులు,నేతృత్వంలోమాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా , తహశీల్దార్ కార్యాలయం నుంచి రాఘవేంద్రస్వామి కూడలి మీదుగా మఠం ముఖద్వారం వరకు పోలీసు,అంబులెన్స్, అగ్నిమాపక, ప్రవేయిట్ వాహనాలు సైరన్ తో మాక్‌డ్రిల్ కార్యక్రమం పై ప్రజలు అవగాహన కల్పించారు. అనంతరంమఠంముఖద్వారంముందుఅధికారులు మాట్లాడుతూ భారత్–పాక్ యుద్ధం మధ్య ఉధృతి పరిస్థితుల నేపద్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మాక్ డ్రిల్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ వాహనాలు సైరన్ మోగిన వెంటనేప్రజలుఇళ్ళలోఉంటే ఇంటికే పరిమితం కావాలన్నారు. బయట ఉన్న వారు, వాహనదారులు,సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాలన్నారు. మాక్ డ్రిల్‌పైసోషల్ మీడియాలో కొంతమందిఅనవసరంగాఅసభ్యకరంగాపోస్టులు పెట్టి భయభ్రాంతులకుగురిచేసేఅవకాశంఉందనివాటికి భయపడకుండా మాకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయంఎస్ఐశివాంజుల్,మాధవరంఎస్ఐ విజయకు మార్ , రెవెన్యూ అధికారులు ఆదాం , నాగేష్ , భీమయ్య , హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినారాయణ , కానిస్టేబుల్ రామాంజీ , లక్ష్మన్న , రెవెన్యూ , పోలీసులు అధికారులు పాల్గొన్నారు.



# వాటర్ ట్యాంక్ కూలి.. తప్పిన ప్రమాదం-2017 లో నాబార్డు నిధులు క్రింద రూ.9 కోట్లు మంజూరు



మంత్రాలయం, మే 7,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయంలో వాటర్ ట్యాంక్ కూలి పెను ప్రమాదం తప్పిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మంత్రాలయంలోని రాఘవేంద్ర పురంలోని సూగూరు రస్త పక్కన 2017 సంవత్సరంలో నాబార్డు నిధులు కింద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి దాదాపు రూ. 9 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. గత ఎనిమిది సంవత్సరాల క్రితం కాలనీ వాసులకు తాగునీరు సరఫరా చేసేందుకు వాటర్ ట్యాంక్ ను అధికారులు నిర్మించారు. అయితే దాదాపు కొన్నేళ్ల గా వాటర్ ట్యాంక్ వడకంలో లేక పగళ్లు ఏర్పడింది. అయితే అది గమనించని అధికారులు రెండు వారాల నుంచి వాటర్ ట్యాంక్ కు నీరు సరఫరా చేస్తూ రాఘవేంద్ర పురం కాలనీ వాసులకు తాగునీరు అందిస్తున్నారు. అయితే అప్పటి కాంట్రాక్టర్ వాటర్ ట్యాంక్ ను నాసిరకంగా నిర్మించడంతో కూలి పడిందని కాలనీ వాసులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే అక్కడ ఎప్పుడు జనసందడి ఉండే ప్రాంతం అది. ఎప్పుడూ ఆ వాటర్ ట్యాంక్ దగ్గర గ్రామస్తులు, పిల్లలు ఎక్కువగా కూర్చునే వారని అయితే మిట్ట మధ్యాహ్నం కావడంతో వాటర్ ట్యాంక్ కూలే సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను నాసిరకంగా చేపట్టిన కాంట్రాక్టర్ పై అలాగే అందుకు సహకరించిన అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# 25 సంవత్సరాల క్రితం విద్యా బుద్ధులు నేర్పిన గురువుకు ఘన సన్మానం

మంత్రాలయం, మే 7,(శ్రీచక్ర) : తెలంగాణ రాష్ట్రం, జోగలాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం, రామాపురం గ్రామంలో 1993–2001 సంవత్సరం వరకు శ్రీ వికాస్ విద్యా మందిర్ ద్వార ఎంతో మంది విద్యార్థులు కు విద్యా బుద్ధులునేర్పిన గురువు మధుసూదన్ రావు ను బుధవారం రామాపురం గ్రామం లో శివాలయం ను దర్శనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గురువుగారి శిష్యుడిలో ఒకరైన బి. కృష్ణ టీచర్ , శివాలయంలో గురువును ఘనంగా సన్మానించడం జరిగింది. మీరు ఆనాడు నేర్పిన విద్యాబుద్ధులు ద్వారానే ఈరోజు నేను ఉపాధ్యాయుని స్థిరపడ్డారని తెలియజేయడం జరిగింది .రామాపురం గ్రామంలో ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని గురువు మధుసూదన్ రావు తెలియజేయ జేశారు. 25 సంవత్సరాల తర్వాత గ్రామాన్ని సందర్శించుకోవడం ,ఆనాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకోవడం ,తాను విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలని సందర్శించడం చాలా ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు .ఈ సన్మాన కార్యక్రమం లో జంగం గురు , పూజారి ,ఆంజనేయులు పాల్గొన్నారు



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**యూట్యూబ్ న్యూస్ ఛానల్ కు జిల్లాకు10 అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి**

**సీనియర్ జర్నలిస్ట్ మీసాల రామస్వామి డిమాండ్**



కర్నూలు, మే 7(శ్రీచక్ర): జిల్లాలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గ్రామాల్లో నాలుగు సెంట్లు, పట్టణాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని జర్నలిస్టులు మీసాల రామస్వామి, రంగా రవీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారంకర్నూలుకలెక్టర్ కార్యాలయంలో కర్నూలు జిల్లా రెవెన్యూ అధికారి సి, వెంకటనారాయణను కలిసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రెస్ క్లబ్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులో రామస్వామి, రంగా రవీలు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వివిధ రకాల అనారోగ్య కారణాలతో జర్నలిస్టులు మృతి చెందుతున్నారని వారి కుటుంబాలకు భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పని చేస్తున్న యూట్యూబ్ న్యూస్ ఛానల్ లకు జిల్లాకు 10 చొప్పున అక్రిడిషన్ కార్డులు మంజూరు చేయాలని, 15 ఏళ్లకు పైగా పని చేస్తున్న జర్నలిస్టులందరికీ పెన్షన్స్ సౌకర్యాలు కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చెన్నయ్య, జయ బాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలి

**పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎన్సీసీ అధికారులతో**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా టెలి కాన్ఫరెన్స్**



కర్నూలు, మే 07 (శ్రీచక్ర): అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ జిల్లాలోని కీలక ప్రదేశాల్లో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఫైర్, ఎన్సీసీ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ద్వారా మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయన్నారు.. ఆ మేరకు జిల్లాలో ఓర్వకల్లు ఎయిర్పోర్ట్, ఇతర పారిశ్రామిక ప్రాంతాలు, డిఆర్డీవో, మంత్రాలయం దేవాలయం చుట్టుపక్కల గ్రామాలు, , కొండారెడ్డి బురుజు ప్రాంతం తదితర ముఖ్యమైన ప్రదేశాల్లో ఈ రోజు సాయంత్రం లోపు మాక్ డ్రిల్ నిర్వహించి నివేదిక అందచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు, పోలీస్, ఫైర్, ఎన్సీసీ అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించారు. మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫ్ఫైర్స్ ద్వారా జారీ చేసిన ఎస్ఓపీ (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్) ప్రకారం మాక్ డ్రిల్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మాక్ డ్రిల్ చేసే ముందు ప్రజలు భయాందోళనలకు గురి కాకుండా ముందుగా సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.. అడిషనల్ ఎస్పీ, సబ్ కలెక్టర్, ఆర్డీవో లతో ఈ అంశంపై మాట్లాడారు..టెలి కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ, డి ఆర్వో వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రం ఒక గొప్ప నాయుకుడిని కోల్పోయింది

రాయచోటి ,రాష్ట్రం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, రాయచోటి టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు మరణం టిడిపి కి, జిల్లా ప్రజలకు తీరని లోటు అని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. వారు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణానికి చేరుకుని టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ రాయుడు భౌతిక గాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాలకొండ రాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కేవలం ప్రజల కోసమే సుగవాసి పాలకొండ రాయుడు తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వ్యక్తి గొప్ప వ్యక్తిని అన్నారు. నాలుగు శతాబ్దాలుగా రాజకీయ జీవితం అనుభవించిన గొప్ప నాయకుడు పాలకొండ రాయుడు అని అన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ప్రజల కు సేవలందించారనీ గుర్తు చేశారు. ప్రజల కోసమే మొదటినుంచి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పాలకొండ రాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు పాలకొండ రాయుడు కుటుంబాన్ని పరామర్శించడం

# అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి

**సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు**

**అల్లూరి సీతారామరాజు :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు మే..07 (శ్రీచక్ర); అల్లూరి సీతారామరాజు ఒక పోరాట స్ఫూర్తి అని, వారి ధైర్య సాహసాలు యువతకు ఆదర్శనీయం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కొనియాడారు. బుధవారం అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు గారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని.. ఆయన జరిపిన పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు.సమాజం కోసం ప్రాణాలు అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని చాటుకున్న విప్లవ వీరుడన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత కలిగి ఉండాలన్నారు.. అల్లూరి సీతారామరాజును ఆదర్శంగా తీసుకొని దేశ, సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అల్లూరి సీతారామరాజు చరిత్రను విద్యార్థులు అంతా తప్పకుండా తెలుసుకోవాలని , అల్లూరి స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకుని నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.. అల్లూరి



సీతారామరాజు 1897 సంవత్సరంలో జన్మించి కేవలం 27 ఏళ్లు మాత్రమే జీవించి సమాజం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.దేశం కోసం, అడవి బిడ్డల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు. అప్పట్లో బ్రిటిష్ వారు మన్యంలో ఉన్న గిరిజనులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసేవారని, అడవి లో ఉండే ఉత్పత్తులు సేకరించి అమ్ముకునే వారిపై దమనకాండ చేస్తుండగా బ్రిటిష్ వారిపై వివిధ రకాలుగా పోరాడి వారికి విముక్తి కల్పించిన వ్యక్తి అల్లూరి అన్నారు. ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ యువత ముందుకు సాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,సిపిఓ హిమప్రభాకర్ రాజు, కలెక్టరేట్ ఏఓ విజయశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా టూరిజం అధికారి విజయ,జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి చేనేత కార్మికుడు ఒక పారిశ్రామిక వేత్త కావాలి

**చేనేత కార్మికులు సొసైటీ లుగా ఏర్పాటై**

**ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి**

**చేనేత & జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి**

కర్నూలు, మే 07 (శ్రీచక్ర): ప్రతి చేనేత కార్మికుడు ఒక పారిశ్రామిక వేత్త కావాలని చేనేత ఉ జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో చేనేత కార్మికుల ఐడి కార్డులు, సొసైటీ ఏర్పాటు తదితర అంశాల పై సంబంధిత అధికారులతో చేనేత ఉ జౌళి శాఖ కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చేనేత కార్మికులు సొసైటీ లుగా ఏర్పాటై ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. సొసైటీ లుగా ఏర్పడినప్పుడే ముద్ర రుణాలు, హెల్త్ ఇన్సూరెన్స్, యార్న్ సబ్సిడీ వంటి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.. 2 వేల 849 మంది చేనేత కార్మికులకు పెన్షన్ లు ఇస్తున్నారని, అయితే కేవలం 3 సొసైటీ లు మాత్రమే యాక్టివ్ గా ఉన్నాయన్నారు..అర్హులైన చేనేత కార్మికులు అందరూ సొసైటీ లుగా ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ డీఆర్డీఏ, మెప్మా, చేనేత శాఖ అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపినట్లయితే చేనేత ప్రక్రియలకు ఎన్ఆర్ఎల్ఎం (నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్) కింద నిధులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.. స్కిల్ అప్గ్రేడేషన్ కింద లక్ష 50 వేల రూపాయలు, టెక్నికల్ టెక్నాలజీ అప్గ్రేడేషన్, డిజైన్ డెవలప్మెంట్ తదితర అంశాలకు దాదాపు రూ. 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఉత్పత్తులను తయారు చేసి అమ్మితే వారికి దాదాపు 5 లక్షల 82 వేల రూపాయలు లాభం వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. మరల రెండవ దఫా కింద కూడా 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తద్వారా చేనేత లు పారిశ్రామిక వేత్తలుగా మారుతారన్నారు..కాంచీపురం లో చేనేత సొసైటీలు విజయవంతంగా నడుస్తున్నాయని, చేనేత కార్మికులకు స్టడీ టూర్లు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు..కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆన్లైన్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసుకున్న





వారికి చేనేత ఐడి కార్డులు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలను 30 మందిని కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పీడీలను ఆదేశించారు. ఇందుకు సంబంధించి గ్రూపు సభ్యులతో సమావేశాన్ని నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే సొసైటీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చేనేత జౌళి శాఖ ఏడి ని ఆదేశించారు. ఎన్ ఎల్ ఆర్ ఎమ్ పథకం ప్రయోజనాలను గురించి తెలుగు లో కరపత్రాలను ముద్రించి స్వయం సహాయక సంఘాలలో ఉండే చేనేత మహిళలకు పంపిణీ చేసి అవగాహన కల్పించాలని కలెక్టర్ మెప్మా పిడి, డిఆర్డిఏ ఏపీడి లను ఆదేశించారు.ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి చేనేతకు 365 రోజులు పని కల్పించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని , ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు...ఎమ్మిగనూరు లో 3 వేల నుండి 4 వేల వరకు చేనేత కార్మికులు ఉన్నారని, వారికి ఐడి కార్డులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.. ఎమ్మిగనూరు ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు లో ముందుగా 25 ఎకరాల్లో మౌలిక వసతులు, ఎకో సిస్టమ్, ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు..ఎమ్మిగనూరు చీరలకు విశిష్టత ఉందని, ఎమ్మిగనూరు బ్రాండ్ కు ప్రత్యేకత తీసుకువచ్చి చేనేత కార్మికులను ఆదుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కమిషనర్ ను కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, హ్యాండ్లూమ్ ఏడి నాగరాజారావు, ఎమ్మిగనూరుచేనేత కార్మికులు, మెప్మా పీడీ నాగ శివ లీల, డిఆర్డియే ఎపిడి, ఎల్డీఎం తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అందని కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు, రుణాల ఎంపికలో దివ్యాంగులకు 5% వాట ఎక్కడ ఇస్తున్నారు, రాష్ట్ర డిఈఎఫ్ అధ్యక్షులు బి. సి.నాగరాజు వెల్లడి,

ఎమ్మిగనూరు,ఏప్రిల్, 7( శ్రీ చక్ర):-కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బుధవారం జరిగిన రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు బి.సి.నాగరాజు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో వచ్చిన వివిధ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మొదలైన కార్పొరేషన్ రుణాలు ఎంపికలో దివ్యాంగులను విస్మరించారని, అందుకే ఈ రోజు జిల్లా "ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ" ఎడి రుయిస్ ఫాతీమ మేడం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు ఐదు శాతం వాటాలపై వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని అమె హమీ ఇచ్చారని తెలిపారు, ముఖ్యంగా గతంలో కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు 2016 - వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రతి సంక్షేమాభివృద్ధి, సబ్సిడీ, రాయితీ పథకాలలో దివ్యాంగులకున్న 5% రిజర్వేషన్ ను పటిష్టంగా అమలు చేయాలని తగిన సర్క్యులర్ జారీ చేసినప్పటికీ ఈ వివిధ కార్పొరేషన్ ల సబ్సిడీ రుణాల ఎంపికలో స్థానిక మున్సిపల్ మరియు ఎంపిడిఓ కార్యాలయ అలాగే బ్యాంకింగ్ అధికారులు దివ్యాంగుల రిజర్వేషన్లను అమలు చేయడం లేదని





ఆవేదన వ్యక్తం చేశారు, ఇక్కడ రాజకీయ పార్టీల కనుసన్నల్లో ఈ అధికారులు మెలుగుతూ దివ్యాంగుల సంక్షేమ సాధికారతను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా ఈ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన వ్యక్తం చేస్తామని, కోర్టు ను కూడా ఆశ్రయిస్తామని దివ్యాంగులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డిఈఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదోని కమతం వెంకటేశ్, నందికోట్కూర్ కన్వీనర్ చంద్ర, కార్యకర్తలు చెన్నయ్య, కేషన్న తదితరులు పాల్గొన్నారు

# వెలుగులోకి పెద్దిరెడ్డి అక్రమాలు

**కలకలం రేపుతున్న బుగ్గమఠం ఆక్రమణలు**

తిరుపతి, మే 7, తిరుపతి నగరంలో బుగ్గ మఠం భూముల సర్వే రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూములను ఆక్రమించారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బుగ్గ మఠం భూముల రీ సర్వే జరుగుతోంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నివాసం ఉంటున్న భూములు ఇదివరకు బుగ్గ మఠానికి చెందినదిగా చెబుతున్నారు. అయితే ఈ భూములు తన సోదరుడు కొనుగోలు చేసినవని పెద్దిరెడ్డి చెబుతుండగా.. తాజాగా రీ సర్వే చేసిన అధికారులు బుగ్గ మఠం భూములు ఆక్రమణకు గురయ్యాయని ప్రాథమికంగా నిర్ధారించారు. 6 సర్వే నంబర్లలో తమ మఠానికి 14.49 ఎకరాల భూమి ఉందని, వాటికి హద్దులు తెలపాలంటూ తిరుపతి అర్బన్ తహసీల్దార్‌కు బుగ్గ మఠం ఈవో వెంకటేశ్వర్లు గత నెల 17న వినతిపత్రం ఇచ్చారు. ఈ నెల 3న రెవెన్యూ, సర్వే అధికారులు రోవర్ ద్వారా హద్దులను గుర్తించారు. అదే రోజు సంబంధిత నివేదికతో పాటు స్కెచ్, గూగుల్ మ్యాప్‌లను బుగ్గ మఠం అధికారులకు అందించారు.మొత్తం 14.49 ఎకరాల్లో 3.88 ఎకరాలు మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆక్రమణలో ఉన్నట్లు గతంలోనే విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. రికార్డులు ఉంటే అందించాలని బుగ్గ మఠం అధికారులు ఆయనకు నోటీసులు ఇచ్చినా ఇప్పటివరకూ స్పందించలేదు.

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఆ భూమిలో నుంచి పెద్దిరెడ్డి నివాసానికి వెళ్లేందుకు 9.51 లక్షలతో సిమెంట్ రోడ్డును నిర్మించారు. రహదారికి పక్కనే బుగ్గ మఠం స్థలంలో పశుగ్రాసం సాగు చేస్తున్నారని సర్వే అధికారులు ఇచ్చిన స్కెచ్‌ను బట్టి తెలుస్తోంది.స్థానికుల విజ్ఞప్తి మేరకు రహదారి వేస్తున్నామని అప్పట్లో పేర్కొన్నా, ఇప్పటికీ ఆ మార్గంలో సామాన్యులు రాకపోకలు సాగించే పరిస్థితి లేదు. మరోవైపు మఠానికి ఎంత భూమి ఉంది? ప్రస్తుతం ఉన్నది ఎంత? లీజుకు ఇచ్చింది ఎంత? అనే వివరాలు అందించాలని తిరుపతి ఆర్డీవో కార్యాలయ అధికారులు బుగ్గ మఠం ఈవోను కోరారు. వాటితోపాటు తాము గుర్తించిన హద్దుల ప్రకారం ఎంత భూమి ఆక్రమణలో ఉందో తెలపాలన్నారు. ఈ సమాచారం ఇచ్చేందుకు 10 రోజులు సమయం కావాలని మఠం అధికారులు కోరారు. ఆ తర్వాత కబ్జా చేసిన వ్యక్తులపై రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోనుంది.నగరంలో ముఖ్యమైన ప్రాంతాలంతా ఇదివరకు ఉన్న మఠాలకు చెందినవే. హథిరామ్ మఠం తరహాలో బుగ్గ మఠానికి సైతం నగరంలో వేలాది ఎకరాల భూములు ఉన్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న ఈ భూములు కోట్ల రూపాయలు ఖరీదైనవి. అయితే ఇందులో చాలావరకు ఆక్రమణకు గురయ్యాయి. చాలా ఏళ్ల క్రితం ఈ భూములను మఠం పెద్దల నుంచి కౌలుకు తీసుకుని చివరకు వాటిని సొంతం చేసుకున్నారు. ఈ భూములపై వివిధ కోర్టుల్లో అనేక కేసులు కూడా నడుస్తున్నాయి.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తిరుపతి నగరం నడిబొడ్డున సొంతిల్లు ఉంది. ఇంటి చుట్టూ గోశాల, ఇతర ప్రత్యేక భవనాలు ఉన్నాయి. సుమారు మూడేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఆక్రమించుకొని పెద్దిరెడ్డి తిరుపతిలో నివాసిస్తున్నారని నాడు ఆరోపించారు. చంద్రబాబు ఆరోపణలు అవాస్తవం అంటూ మంత్రి హోదాలో అప్పుడే పెద్దిరెడ్డి చంద్రబాబుకు కౌంటర్ ఇచ్చారు.బుగ్గ మఠం భూములు ఆక్రమణకు గురయ్యాయని తాజాగా సర్వే అధికారులు ప్రాథమికంగా నిర్ధారించడంతో ఇప్పుడు ఏం చేయబోతున్నారన్న చర్చ నడుస్తోంది. ఎందుకంటే పుంగనూరు నియోజకవర్గంలోని సదుం అటవీ ప్రాంతం నడుమ పెద్దిరెడ్డి అతిథి గృహం నిర్మాణంపై కూడా ఆ మధ్య పెను దుమారం రేపింది.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి వర్థంతి కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,




భీమవరం మే 7( శ్రీచక్ర )స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్థంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూలమాల వేసి, గౌరవవందనం తెలుపుతూ నివాళులు అర్పించారు.అనంతరం రెండు నిమిషాల మౌన ప్రణామం ద్వారా ఆయన త్యాగాలను స్మరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..అల్లూరి సీతారామరాజు ఒక వ్యక్తి కాదు ? ఒక భావన. బ్రిటిష్ వారి దుర్మార్గ పాలనను ఎదిరించి, ఆంధ్రా గిరిజనులకు ధైర్యాన్ని, న్యాయాన్ని నేర్పించిన యోధుడు. ఆయన జీవితమంతా ధైర్యం, త్యాగం, దేశభక్తితో నిండిపోయినది. అల్లూరి త్యాగాలు నేటి యువతకు మార్గదర్శకం కావాలి. పోలీసు శాఖకు ఆయన ఆదర్శనీయుడు. ప్రజల సేవలో, న్యాయ పరిరక్షణలో, పోలీస్ వ్యవస్థ ఆయన విలువలతో ముందుకు సాగాలి." అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , భీమవరం సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్.జయసూర్య , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి...!

### కూటమి నేత మంత్రి తండ్రి సత్యం



రామచంద్రపురం,మే 7 ( శ్రీచక్ర) "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఈనెల 10న రామచంద్రపురం విఎస్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ప్రముఖ సంస్థ టాటా ఎలక్ట్రికల్స్ వారితో మెగా జాబ్ మేళా నిర్వహిస్తుననట్లు మంత్రి తండ్రి సత్యం వెల్లడించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రప్రదముగా ప్రముఖ టాటా ఎలక్ట్రానిక్స్ వారితో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ జాబ్ మేళాలో మూడు వేలకు పైగా ఉద్యోగ నియామకాలు చేపడతారన్నారు. ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా చదివిన వారు అర్హులని, 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయసు ఉండాలని అన్నారు. ఇంటర్వ్యూలో ఎంపిక అయిన వారికి మొదట అప్రెంటిస్షిప్ శిక్షణ ఇచ్చి ఆ శిక్షణా కాలంలో స్టైపండు ఇస్తారన్నారు. శిక్షణానంతరం పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తారని వెల్లడించారు. టాటా ఎలక్ట్రానిక్స్ ఎమ్మెన్సీ కంపెనీ హోసూరులో వెయ్యి ఎకరాలకు పైగా విస్తీర్ణంలో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో, వసతులతో ఏర్పాటు చేయబడిందని, అర్హులైన వారు ఈ మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తారని, శిక్షణ కాలంలో ఉచిత భోజనం, రవాణా ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తారు అన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి నేటి తరానికి ఆదర్శం కావాలి

### ఘన నివాళులు అర్పించిన కూటమి నేతలు

రామచంద్రపురం,మే 7 ( శ్రీచక్ర)ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిదురించిన మన్యం వీరుడు, భారతీయుల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించిన అల్లూరి సీతారామరాజు నేటి తరానికి ఆదర్శం కావాలని కూటమి నేత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు.అల్లూరి వర్ధంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో ప్రధాన పాత్ర పోషించి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి సాయుధ పోరాటం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు, త్యాగం నేటి ఆధునిక తరానికి ఆదర్శం కావాలన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం మొగల్లు గ్రామంలో 1897 న అల్లూరి జన్మించారన్నారు. స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలు త్యాగం చేసి అల్లూరి సీతారామరాజు చరిత్ర పుటల్లో నిలిచారన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సిద్ధిస్తుందని నమ్మి అలుపెరగని పోరాటం చేసిన త్యాగమూర్తి అన్నారు. ధైర్య సాహసాలకు మారుపేరుగా, బ్రిటిష్ పాలకుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచి తన యవ్వన కాలంలోనే ప్రాణాలర్పించిన మహనీయుని త్యాగాలను గుర్తు చేసుకోవడం అందరి కర్తవ్యం అన్నారు. అల్లూరి రామచంద్రపురంలోని కృత్తివెంటి పేర్రాజు పంతులు స్కూల్లో చదువుకోవడం ఈ ప్రాంత వాసుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, అల్లూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు




భీమవరం మే 7,(శ్రీ చక్ర) బుధవారం జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో మాస్ కాపీ, పేపర్ లీకేజ్ వంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు మౌలిక వసతులైన టాయిలెట్స్, త్రాగునీరు ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్.టి.సి బస్సులు పరీక్షల సమయంలో తిరిగే చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఎక్కడ కూడా జిరాక్స్ కేంద్రాలు తెరవకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు శ్రద్ధ వహించాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మే 12 నుండి మే 20 వరకు ఉ.9.00 గంటల నుండి మ.12.00 గంటల వరకు, మ.2.30 గంటల నుండి సా.5.30 గంటల వరకు జరుగుతాయన్నారు. 40 కేంద్రాలలో 18, 265 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు: పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు మే నెల 19వ తేదీ నుండి మే 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు 26 కేంద్రాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 5,613 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ మే నెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ ఎగ్జామ్స్ జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎస్.ఎస్.సి పరీక్షలకు 405 మంది, ఇంటర్మీడియట్ పరీక్షలకు 908 మంది హాజరవుతారన్నారు. ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ పరీక్షలకు సంబంధించి ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే వారికి 4 సెంటర్లు, ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్న వారికి 4 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పి భీమారావు, డిఐఈఓ ఏ.నాగేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సత్యనారా యణ, డిపిఓ అరుణ శ్రీ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు ఎం.వి.ఆర్ దేవరాజు, కెవి రామారావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనుచరులమని అక్రమ వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు ( పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హెచ్చరిక.. )




జీలుగుమిల్లి ఏప్రిల్ 7 ( శ్రీ చక్ర) బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పత్రికావిలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కొంతమంది తన పేరు చెప్పి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. కొంతమంది తన పేరు మరియు కూటమి ప్రభుత్వము యొక్క నా యకులమని చెప్పి ఉద్యోగాలు ఇప్పిస్తాం , ఇతర పనులు చేయిస్తాం అంటూ ప్రజలని మోసం చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందయని ఆయన తెలిపారు. అలాంటి వారు ఎవరైనా వుంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు తన పేరు చెప్పి అలాంటి వసూళ్లకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డపేరు వచ్చినా తన పేరు చెప్పి బెట్టింగులు, జూదాలు, భూకబ్జాలు, దందాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. పోలవరం నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా తాను సేవ చేస్తూ ఉంటే కొంతమంది తన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు .తన పేరు చెప్పి ఎవరైనా అక్రమాలకు పాల్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 8978989476 కు వాట్స్ అప్ ద్వారా తనకు తెలియజేయాలన్నారు. అనంతరం ఈరోజు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . స్వాతంత్రం కోసం పోరాడిన యోధులలో అల్లూరి సీతారామరాజు ఒకరని బ్రిటిష్ వారిని ఎదిరించిన మహనీయుడని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్. జనసేనమండల అధ్యక్షులు పసుపులేటి రాము. వేలేరుపాడు జనసేన అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ. జనసేననాయకులు కోలా మధు . కార్యకర్తలు పాల్గొన్నారు..

## కోలంకలో ఘనంగా శ్రీ కనకదుర్గమ్మ దేవి వార్షికోత్సవం. హోమం ప్రత్యేక పూజలు నిర్వహించిన నరసింహనాయుడు దంపతులు.



కాజులూరు ,మే 7 (శ్రీచక్ర)కాజులూరు మండలం కోలంక గ్రామంలో యానం- ద్రాక్షారామ ప్రధాన రహదారణ అనుకుని వేంచేసియున్న శ్రీకనకదుర్గమ్మ దేవి.19 వ వర్శికోత్సవ వేడువులు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న కుమారుడు వెంకట నరసింహ నాయుడు, శ్రీ లక్ష్మి ప్రియాంక దంపతులు పీటల మీద కూర్చుని అమ్మవారికి హోమం ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలతో అమ్మవారికి కుంకుమ పూజ తోపాటు పలు రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా నరసింహనాయుడు దంపతులను బొండా వెంకన్న దంపతులు ఆశీర్వదించి దీవెనలు అందజేశారు. గ్రామంలో వార్షికోత్సవంతోపాటుబుధవారంశ్రీకనకదుర్గఅమ్మవారి పుట్టినరోజు పురస్కరిం చుకుని ఈ కార్యక్రమానికి గ్రామంలో పలువురు భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# విప్లవ వీరుడు అల్లూరి స్ఫూర్తితో మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కండి...!పి.డి.ఎస్.యు- పి.వై.ఎల్ ప్రజా సంఘాల పిలుపు.




రామచంద్రపురం,మే 7 (శ్రీచక్ర)ద్రాక్షారామ శ్రీనివాస శైల ఐ.టి.ఐ కాలేజీలో భారత స్వతంత్ర సమరయోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని పి.డి.ఎస్.యు- పి .వై.ఎల్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఐ.టి.ఐ కాలేజీ ప్రిన్సిపాల్ సి.హెచ్.సత్యనారాయణ, పి డి .ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు, పి.వై.ఎల్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి తదితరులు నివాళులర్పించారు. పి.డి .ఎస్ .యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు, పి. వై .ఎల్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజవాదుల్ని గడగడ లాడించి, దేశ స్వాతంత్రం కోసం ఆదివాసిలతో కలిసి పోరాటం నడిపిన విప్లవ వీరుడు, మన్యం సూర్యుడు అల్లూరి సీతారామరాజు ఆదివాసీలకు అండగా ఉండి, ఆదివాసి హక్కులు, చట్టాల కోసం ఉద్యమించి. ఆదివాసీల అడవి సంపదను దోచుకు తింటున్న సామ్రాజ్యవాదులకు, స్వదేశీ, విదేశీ ,కార్పొరేట్ సంస్థలకు జాతీయ సంపదను అప్పచెప్పుతున్న కేంద్ర రాష్ట్ర పాలకవర్గల విధానాలకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు, క కార్మికులు దేశ ప్రజలందరూ కూడా ఉద్యమించాలని అన్నారు. అటవీ సంపదను దోచుకోవడానికి గిరిజనులను అడవి నుంచి గెంటి వేయడానికి ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలను, అమాయక ప్రజలను చంపుతున్నారని. నిర్బంధ చర్యలు ఫాసిస్టు విధానాలు కొనసాగిస్తున్నారని. కార్పొరేట్ సామ్రాజ్యవాదులకు ఊడిగం చేస్తూ దేశ ప్రజలను కష్టాలకు గురిచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాటం చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగ యువతకు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక. క్రిమినల్ నేరస్తులుగా మారుతున్నారని. విద్యార్థులు యువతలు ఉపాధి ఉద్యోగ అవకాశాలకై ఉద్యమించాలని. దేశ సంపద కార్పొరేట్ శక్తులకు హారతి పళ్లెంలో పెట్టి అప్పగిస్తున్నారని, దేశాన్ని సామ్రాజ్యవాదులకు కార్పొరేట్ శక్తులకు నిలువునా తాకట్టు పెడుతున్నారని. ఈ విధానాలకు వ్యతిరేకంగా యువత విద్యార్థులు అల్లూరి స్ఫూర్తితో మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జి. భీమేశ్వరరావు, సి.హెచ్ ప్రకాష్, ఎస్.కళ్యాణ్, పి.డి.ఎస్.యు నాయకులు పిట్ట తేజ, ఎం. భవాని శంకర్, మధు కుమార్ తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు మజ్జిగ ఉపశమనం :డాక్టర్ చప్పిడి




రామచంద్రపురం,మే 7 (శ్రీచక్ర)ఎండ తీవ్రతకు మజ్జిగ మంచి ఉపశమనాన్ని ఇస్తుందని బాటసారిలకు మజ్జిగ పంపిణీ ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు .గాంధీనగర్ ఒంటిమామిడి సెంటర్లో రత్న మెడికల్స్ వార్షికోత్సవం సందర్భంగా స్వాతి హెల్పింగ్ హాండ్స్ కోశాధికారి కొత్త శ్రీరాములు ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ కార్యక్రమం జరిగింది 100 లీటర్ల పెరుగును మజ్జిగగా కలిపి రుచికరంగా దహర్థులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ మా క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఇంకా ముందు ముందు మంచి కార్యక్రమాలు చేయడానికి ప్రయత్నిస్తామని చెప్పారు కార్యక్రమంలో శ్రీమతి శ్యామల అల్లై కిరణ్ కుమార్ సతీష్ భవాని సరళ ధూళి శ్రీనివాసరావు, భవాని స్వీట్స్ బాబి తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## చిల్డ్రన్ స్పెషలిస్ట్ గా నరేంద్ర కుమార్ బాధ్యతలు

రామచంద్రాపురం, మే 7 (శ్రీచక్ర)రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో పి .నరేంద్ర కుమార్ ఎండి చిల్డ్రన్ స్పెషలిస్ట్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేనకు బుధవారం ఈ సందర్భంగా ఆయనను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జేఏసీ ఉపాధ్యక్షుడు మాధవ రపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నెంబర్ , రిటైర్డ్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ గొల్లపల్లి కృష్ణ , బి రవీంద్ర , ఏపీ ఎన్జీ జి వో అసోసియేషన్ కోశాధికారి మాధవరపు కాశీ విశ్వేశ్వర రావు ,ఏరియా హాస్పిటల్ రిటైర్డ్ సూపర్డెంట్ కే .సూర్య కుమారి ,జి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమిస్తున్నానని నమ్మించి శారీరకంగా అనుభవించి మోసగించిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు,.

భీమవరం మే 7 (శ్రీచక్ర ) ప్రేమిస్తున్నానని నమ్మించి శారీరకంగా అనుభవించి మోసగించిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, బాధితురాలికి ఐదు లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని భీమవరం ఫోక్సో కోర్టు న్యాయమూర్తి బుధవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భీమవరం పట్టణం గునుపూడి కి చెందిన ఓ బాలికతో 2013లో అప్పటి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం గ్రామానికి చెందిన జేష్ట కుమార్ కిషోర్ అనే యువకుడు పరిచయం పెంచుకున్నాడు. ప్రేమిస్తున్నానంటూ నమ్మించాడు. 2019 వరకు ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని, నమ్మించి ఆమెను లోబరుచుకున్నాడు అనంతరం ఆమెను పెళ్లి చేసుకోబోనంటూ మోసగించాడు. దీనితో బాధితురాలు భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అప్పటి సీఐ కృష్ణ భగవాన్ కేసు నమోదు చేశారు. వాదోపవాదాల అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయి కుమార్ కిషోర్ కు జీవిత కాలం జైలు శిక్ష విధిస్తూ, బాధితురాలికి ఐదు లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని భీమవరం ఫోక్సో న్యాయస్థానం న్యాయామూర్తి డాక్టర్ బి లక్ష్మీనారాయణ బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ బ్రహ్మయ్య వాదించారు. భీమవరం వన్ టౌన్ సిఐ నాగరాజు,, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జూల్ఫాకర్ ఏఎస్ఐ కోళ్ల శ్రీనివాసు, మహిళా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ బాబు ప్రాసిక్యూషన్ కు సహకరించారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పులఖండం కోటేశ్వరరావుకు అభినందన సభ



భీమవరం మే 7 (శ్రీచక్ర )సిటిజన్స్ ఫోరం, భీమవరం వారి ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పులఖండం కోటేశ్వరరావుకు అభినందన సభ కార్యక్రమం బొండా వెంకటేశ్వరరావు నిలయం నందు బుధవారం నిర్వహించారు. సభకు బొండా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా, వేదికపై ప్రధాన కార్యదర్శి ల.కరుణాకర రావులు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన చాంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ అధ్యక్షునిగా నియమితులైన కోటేశ్వరరావు మా సంస్థ ఉపాధ్యక్షుడిగా ఎన్నో సంవత్సరాలుగా సేవలందించారని, ఆయన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా పదవీకాలంలో సంఘ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా సేవలందించాలని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇదే సందర్భంలో ఫోరం సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శిగా తిరిగి నియమితులైన కాగిత వెంకటరమణను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పేరిచర్ల లక్ష్మణ వర్మ,అరసవల్లి సుబ్రహ్మణ్యం, మట్లపూడి సత్యనారాయణ, మేళం దుర్గాప్రసాద్,షేక్ బాబాజీ సాహెబ్, గ్రంధి కుమార వెంకటేశ్వర ప్రసాద్, తోరం సూర్యనారాయణ,సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్, పిల్ల విక్టర్ దేవరాజ్, అలివేలు మంగతాయారు, నరహరిశెట్టి రూపవాణి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టిన దిలీప్ కుమార్ నాయక్



కోట మే 7 (శ్రీ చక్ర) : కోట మండలంలోస్థానిక ఎంపీడీవో కార్యాల యంలో ఇన్చార్జి ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్నఎంపీడీవో వేణు స్థానంలో నూతనంగా ఎంపీడీవో గా దిలీప్ కుమార్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో అన్నమయ్య జిల్లా తంబళ్ళపల్లి లో వి ఓ పి ఆర్డీ గా పనిచేస్తూ కోట మండలానికి ఎంపీడీవో గా రావడం జరిగింది.

## ఉగ్రవాదులతో చేతులు కలిపి భారతదేశాన్ని దెబ్బతీయాలని చూస్తున్న పాకిస్తాన్ కు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు



ఆత్మకూరు.. మే 7. శ్రీ చక్ర.బుధవారం సోమశిల లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచంలో అగ్రదేశాల సరసన నిలుస్తున్న భారతదేశాన్ని దెబ్బతీయాలని పాకిస్తాన్ ఉగ్రవాదులతో చేతులు కలిపి కాశ్మీర్ లోని పహాల్గంలో ఉగ్రదాడికి పాల్పడిందన్నారు. ఈ దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరంగా మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ తగిన మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నమైందన్నారు. భారతీయులంతా దేశ భద్రత కోసం సంఘటితం కావాలన్నారు. మంగళవారం అర్ధరాత్రి పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం అంతమొందించడం భారతదేశాన్ని సగౌరవంగా తలెత్తుకునేలా చేసిందన్నారు. ఉగ్రవాదం అంతమయ్యేంతవరకు ఇది కొనసాగుతుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన దేశమని, ఆర్థికంగా అన్ని రంగాల్లో బలపడుతున్న భారత్ ను ధైర్యంగా ఎదుర్కోలేక ఉగ్రదాదులను పాకిస్తాన్ ప్రోత్సహిస్తుందని ఆనం అన్నారు. దేశ ప్రజలందరూ దేశ రక్షణ కోసం ఏకతాటిపై నిలబడి పాకిస్తాన్ దాడులను, కుట్రను తిప్పి కొట్టేందుకు సంఘటితం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. దేశ భద్రత, రక్షణ కోసం భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రజలంతా అండగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి 4 లక్షల ఎకరాలకు సాగునీరు విడుదల

**ఇది జిల్లా రైతాంగం చరిత్రలో ఒక నూతన అధ్యాయంమంత్రి ఆనం రామనారాయణరెడ్డి**
**సోమశిల జలాశయం నుంచి రెండో పంటకు నీటిని విడుదల చేసిన మంత్రి ఆనం**
**సమగ్ర సాగునీటి యాజమసోమశిల జలాశయం కింద 3.60 లక్షల ఎకరాలకు 40 టిఎంసీలు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**





ఆత్మకూరు. మే 7 శ్రీ చక్ర.గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల జలాశయం నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండో పంట రబీకి నాలుగు లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేయడం జిల్లా రైతాంగం చరిత్రలో ఒక నూతన అధ్యాయమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. బుధవారం ఉదయం రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సోమశిల జలాశయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గంగమ్మ తల్లికి చీర సారే... జలహారతి సమర్పించి పెన్నా డెల్టాకు, ఉత్తర కాలువకు మంత్రి నీటిని విడుదల చేశారు. రెండో పంటకు నీటిని విడుదల చేయడం పట్ల రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో రెండో పంటకు సోమశిల జలాశయం కింద 3.60 లక్షల ఎకరాలకు 44 టిఎంసీలు, తెలుగు గంగ ప్రాజెక్టు కింద ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని 1.60 లక్షల ఎకరాలకు 16 టిఎంసీలు నీటిని నేటి నుంచి రైతుల అవసరాల మేరకు విడుదల చేస్తామని చెప్పారు. తాను సుమారుగా 35 సంవత్సరాలుగా ఐ ఏ బి సమావేశాలకు హాజరవుతున్నానని, ఆ సమావేశాల్లో జిల్లాలో రెండో పంటకు 1.60 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు విడుదల చేసేవారని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో రెండో పంటకు నీటిని విడుదల చేయడంలో సాగునీటి సలహా మండలి సమావేశాల్లో ప్రాంతాల మధ్య, రైతుల మధ్య, ప్రజా ప్రతినిధుల మధ్య తరచూ గొడవలు జరిగేవని, అందుకు భిన్నంగా ఈ ఏడాది అన్ని ప్రాంతాల రైతాంగానికి పుష్కలంగా సాగునీటిని అందిస్తున్నామని చెప్పారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత మొదటి పంటకు నీటిని విడుదల చేసిన అనంతరం సమగ్ర సాగు నీటి యాజమాన్య వ్యవస్థ, నీటి నిల్వ సామర్థ్యం, సరఫరాలో క్రమశిక్షణ పాటించడం వలన జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 100 టీఎంసీల నీరు నిల్వ ఉండేలా తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలనిచ్చాయని, దీంతో రెండో పంటకు సాఫీగా నీటిని విడుదల చేయగలుగుతున్నామని మంత్రి ఆనం చెప్పారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతాంగం సమన్వయంతో ఇటీవల నిర్వహించిన సాగునీటి సలహా మండలి సమావేశంలో రెండో పంటకు నీటి విడుదలపై చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సోమశిల లో నిల్వ ఉన్న 52 టీఎంసీలలో తాగునీరు, ఇతర అవసరాలకు 12 టీఎంసీలను నిల్వ ఉంచి మిగిలిన 40 టీఎంసీలను రెండో పంటకు రైతాంగానికి అందించాలని నిర్ణయించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వంలో ఈ ఏడాది నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం గర్వకారణంగా ఉందని మంత్రి అన్నారు. సోమశిల జలాశయం ద్వారా పెన్నా డెల్టా రెండు లక్షల ఎకరాలకు 22.219 టీఎంసీలు, కనుపూరు ప్రధాన కాలువ కింద 20వేల ఎకరాలకు 2.223 టిఎంసీలు, కావలి కాలువ 74వేల ఎకరాలకు 8.2222 టీఎంసీలు, నార్త్ ఫీడర్ ఛానల్ 35వేల ఎకరాలకు 3.889 టీఎంసీలు, సౌత్ పీడర్ ఛానల్ 35వేల ఎకరాలకు 3.889 టీఎంసీలు మొత్తం 3.64 లక్షల ఎకరాలకు 40.442 టీఎంసీలు సోమశిల జలాశయం ద్వారా, తెలుగు గంగ ప్రాజెక్టు కింద నెల్లూరు జిల్లాలోని 35,360 ఎకరాలకు, తిరుపతి జిల్లాలోని 1,24,640 ఎకరాలకు 16 టీఎంసీలు నీటిని విడుదల చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని పంపిణీ చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. కండలేరు జలాశయం నుంచి తమిళనాడుకు ఐదు టీఎంసీల వరకు నీటిని అందించామని, ఇంకా వారికి అవసరమైన నీటిని సత్య సాయి గంగా కెనాల్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. సోమశిల జలాశయాన్ని సందర్శించిన ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయు డు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారి సూచనల మేరకు జిల్లాలో రెండో పంటకు నీటిని విడుదల చేస్తున్నా మని మంత్రి ఆనం పేర్కొన్నారు. సీఎం ఆదేశాల మేరకు సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు మొదలు పెట్టామని,. ఈ పనులు పూర్తయితే మర్రిపాడు, అనంతసాగరం మండ లాల రైతాంగానికి సాగునీటి, తాగు నీటి సమస్య తీరుతుందన్నారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు... ఈ ప్రాజెక్టు పూర్త యితే ఉదయగిరి నియోజకవర్గం రైతాంగానికి నీరు పుష్కలంగా లభి స్తుందన్నారు. చాలా సంవత్సరాల తర్వాత రెండో పంటకు జిల్లా రైతాం గానికి సరిపడ నీటిని విడుదల చేయ డం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరు ద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సోమ శిల, పెన్నా డెల్టా ప్రాజెక్టు కవి ుటీల చైర్మన్లు కేశవ్ చౌదరి, రాజగోపాల్, ఆర్డిఓ పావని, సోమ శిల, తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ ఈలు వెంకటరమణారెడ్డి, రాధాకృ ష్ణారెడ్డి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# జగన్ 2.0 పాదయాత్ర...



విజయవాడ, మే 7, వైఎస్సార్ కాంగ్రెస్అధినేత జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేస్తారా? పాదయాత్రతో ప్రజల మధ్యకు వెళ్తారా? రెండోసారి ఆయన పాదయాత్ర చేస్తే ప్రజలు ఆదరిస్తారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. త్వరలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేయబోతున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రకటించారు. విశాఖలో జరిగిన పార్టీ శ్రేణుల సమావేశంలో గుడివాడ అమర్నాథ్ ఈ ప్రకటన చేశారు. అయితే ఆయన యధాలాపంగా ఈ ప్రకటన చేశారా? లేకుంటే నిజం తెలిసి మాట్లాడరా? అన్నది తెలియాల్సి ఉంది. నేతల పాదయాత్రతో ఆ పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి సైతం ఆ ఫార్ములాను ఎంచుకున్నారా అన్న అనుమానం కలుగుతోంది. 2003లో ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. దశాబ్ద కాలం పాటు అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీని విజయ బాట పట్టించారు. కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలోకి రావడానికి కారణమయ్యారు. 2014 ఎన్నికలకు ముందు సుదీర్ఘ పాదయాత్ర చేశారు టిడిపి అధినేత చంద్రబాబు. ఆ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కారణమయ్యారు. 2018లో పాదయాత్ర చేశారు జగన్మోహన్ రెడ్డి. 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయానికి కారణమయ్యారు. 2023లో పాదయాత్ర చేశారు నారా లోకేష్. దీంతో 2024 టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కారణమయ్యారు. అందుకే ఈ పాదయాత్ర ఫార్ములాను అనుసరించి 2029 ఎన్నికల్లో గెలవాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. 2024 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయింది. కనీసం ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాలేదు. కేవలం 11 స్థానాలు మాత్రమే వచ్చాయి. పార్టీ నుంచి నేతలు బయటకు వెళ్లిపోయారు. చివరకు పార్టీలో నెంబర్ 2 గా ఉన్న విజయసాయిరెడ్డి లాంటి నేతలు సైతం తమ దారి తాము చూసుకున్నారు. పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. మరోవైపు కూటమి ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ నేతలను టార్గెట్ చేస్తోంది. ఈ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం కంటే పార్టీని కాపాడుకోవడం జగన్మోహన్ రెడ్డి ముందున్న కర్తవ్యం. అందుకే ఆయన తప్పకుండా పాదయాత్ర చేస్తారని పార్టీ శ్రేణుల నమ్మకం. అందులో భాగంగానే గుడివాడ అమర్నాథ్ ప్రకటన చేసి ఉంటారన్నది ఒక అనుమానంరాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది మొదలు జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకి పరిమితం అవుతున్నారు. కనీసం ప్రజల మధ్యకు వచ్చేందుకు ఇష్టపడడం లేదు. మొన్న మధ్యాహ్నం పార్టీ శ్రేణుల పరామర్శకు వచ్చారు. జైల్లో ఉన్న నేతలను పరామర్శించారు. గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడారు. అంతకుమించి ఆయన ప్రజల మధ్యకు వచ్చింది లేదు. జిల్లాల పర్యటనకు వెళ్తానని ఆరు నెలల కిందట ప్రకటించారు. కానీ అది ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు._ అనుమానాలు ఉన్నాయి. చేసి ఉండడంతో.. ఆ స్థాయిలో ప్రజల నుంచి ఆదరణ వచ్చే అవకాశం లేదు. పైగా కూటమి ప్రభుత్వం నుంచి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. అందుకే పాదయాత్ర బదులు బస్సుయాత్ర , జిల్లాల పర్యటనకు ఎక్కువగా ఆయన మొగ్గు చూపే అవకాశం ఉంది.

## కళ్లకు గంతలు కట్టుకుని సీహెచ్ వోల దీక్ష

అమలాపురం,అమలాపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట సి హెచ్ ఓ లు కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన దీక్షకు దిగారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో పది రోజులుగా హెల్త్ ఆఫీసర్ల ఆందోళన కొనసాగుతోంది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ కళ్ళకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన దీక్షకు దిగారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులతో సమానంగా 23% శాతం వేతన సవరణ జరపాలని డిమాండ్ చేసారు. క్లినిక్ అద్దె బకాయిలను వెంటనే చెల్లించి , నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని కోరుతూ ఆందోళనకు దిగారు. గత పది రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యర్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు సంఘ నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. వేతన సవరణ అంశం , పెండింగ్ బకాయిలు , 6 సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం పెరగక పోగా రెండు సంవత్సరాలుగా ఉన్న బకాయిలు కోసం, ఇన్సెంటివ్స్ విషయంలో కూడా ఉన్న అపోహాలు తీసివేసి కేవలం సి హెచ్ ఓ చేసే పని ఆధారంగానే ప్రోత్సాహకాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా మా ఆవేదన పట్టించుకొని పరిష్కరించాలని అన్నారు.

## పీఠాధిపతులకు తులాభారం



మంత్రాలయం, మే 7,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు తులాభారం నిర్వహించారు. బుధవారం కర్నాటక రాష్ట్రం మాండ్య మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ తమ కుటుంబ సభ్యులతో కలిసి బియ్యం, పప్పు, జీడిపప్పు ఇతర వస్తువులతో పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలను తులాభారం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రామకృష్ణ కుటుంబ సభ్యులను శేషవస్త్రం ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.

## కూలిపోయిన వాటర్ ట్యాంక్ ను పరిశీలించిన వైస్సార్సీపీ నాయకులు



మంత్రాలయం, మే 7, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల కేంద్రంలోని రాఘవేంద్ర నగర్ చివరి భాగంలో ఉన్న వాటర్ ట్యాంక్ బుధవారం కూలిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మాజీ సభ్యుడు మల్లికార్జున, వీరారెడ్డి గారు ప్రదేశాన్ని కి కూలిపోయిన ట్యాంకు ను పరిశీలించారు. అనంతరం ఏఈ వెంకట్రాముడు తో మాట్లాడగా 2017లో నిర్మాణం చేపట్టగా గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగాఉండటంఇటీవలట్యాంకుకు వాటర్ సప్లయ్ ట్రైరన్ చేయడం వల్ల కూలిపోయిందని ఏఈ వెంకట్రాముడు వివరించారు. ట్యాంక్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.

## కొత్త రైస్ కార్డులకు దరఖాస్తులు చేసుకోండి..

వెల్దుర్తి మే 07 (శ్రీ చక్ర) : కొత్త రైస్ కార్డులకు దరఖాస్తులు వచ్చే నెల జూన్ నుండి తెల్ల కొత్త రైస్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని మండల తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా అప్లై చేసుకున్న వారు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా రైస్ కార్డు నందు రిలేషన్ మరియు యాడింగ్ మరియు కరెక్షన్ మరియు ఆధార్ సీడింగ్ మొత్తం ఏడు రకాలైన పద్ధతుల ద్వారా రైస్ కార్డును పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం ఈ కొత్త మరియు పాత రైస్ కార్డులను స్మార్ట్ రైస్ కార్డుగా ప్రజలకు అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం జగనన్న బొమ్మతో వచ్చిన కార్డులన్ని మారిపోయి ప్రభుత్వ ముద్రణతో రైస్ కార్డు వస్తుందని పేర్కొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## దేశ ప్రజలే భారతమాతకు రక్షణ కవచం.. భారత బలగాలపై క్రికెటర్ సచిన్ ప్రశంసలు

పహల్గాం ఉగ్రదాడి  కి ప్రతీకారంగా భారత్ బలగాలు బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సింధూర్  నిర్వహించాయి. ఆ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ లోని మొత్తం 9 ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు దాడులు చేసి పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. బలగాలు విజయవంతగా



నిర్వహించిన ఈ ఆపరేషన్‌పై భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు సచిన్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఐకమత్యంలో భయం ఉండదని, బలానికి ఎల్లలు లేవని, దేశ ప్రజలే భారత మాతకు రక్షణ కవచమని సచిన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ప్రపంచంలో ఉగ్రవాదానికి తావు లేదని, మనమంతా ఒక జట్టని అన్నారు. కాగా సచిన్ టెండూల్కర్ సందర్భం వచ్చిన ప్రతిసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మాట్లాడారు. 2008 నవంబర్ 26న జరిగిన ఉగ్రదాడిపై కూడా సచిన్ స్పందించారు. అప్పుడు ఆయన ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తూ ఒక పవర్‌ఫుల్ మెసేజ్ ఇచ్చారు. 'నా అభిప్రాయంలో ఇది దేశంపై జరిగిన దాడి. ఇది ప్రతి భారతీయుడి హృదయాన్ని దెబ్బతీసింది. ఇది కేవలం ముంబై ప్రజలపై దాడి కాదు.' అని వ్యాఖ్యానించారు. ఆ సమయంలో సచిన్ ఇంగ్లండ్‌పై సెంచరీ చేశారు. ఆ సెంచరీని ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.

## పిచ్చెక్కిందా?.. మేకను బలిచ్చి కోహ్లీ ఫోటోకు రక్తాభిషేకం!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు సీఎస్కేపై విజయం సాధించినందుకు మేకను బలి ఇచ్చి దాని రక్తంతో విరాట్ కోహ్లీ పోస్టర్‌కు అభిషేకం చేసి ఆ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ముగ్గురు అభిమానులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ కావడంతో వివిధ పార్టీలు ఆర్సీబీ అభిమానులను తీవ్రంగా విమర్శిస్తున్నాయి. కర్ణాటకలో చిత్రదుర్గ జిల్లాలోని మొలకల్మూరు తాలూకాలోని మరియమ్మనహళ్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. అక్కడ కొంతమంది యువకులు మేకను విరాట్ కోహ్లీ పోస్టర్ ముందు బలి ఇచ్చి వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అరెస్ట్ చేయబడిన వ్యక్తులను సన్న పాలయ్య(22), జయన్న(23), తిప్పేస్వామిలుగా గుర్తించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం చెలరేగింది. ఈ చర్య జంతు సంక్షేమ సంఘాలు, సాధారణ ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. 20 సెకన్ల వీడియోలో విరాట్ కోహ్లీ పోస్టర్ ముందు ఓ వ్యక్తి మేకను పట్టుకుని ఉన్నట్లు కనిపించింది. మరొక వ్యక్తి సీఎస్కే ఆర్సీబీ విజయాన్ని గుర్తు చేసుకుంటూ మేకను కత్తితో విధించాడు.



ఆ తర్వాత ఆ రక్తాన్ని విరాట్ కోహ్లీ పోస్టర్‌కు రక్తాభిషేకంగా అర్పించారు. మూడో వ్యక్తి మేకను తాడుతో పట్టుకుని సాయం చేశాడు. ఆటగాడిపై అభిమానం ఉంటే ఇలాంటి పిచ్చి పనులు చేయొద్దని జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన క్రికెట్ అభిమానులను గ్భ్రాంతికి గురి చేసింది. చాలా మంది జంతు హింసను ప్రోత్సహించినందుకు దీనిని తీవ్రంగా ఖండించారు. స్థానిక అధికారులు ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించారు. మే 3(శనివారం)న చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 2 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు జేకబ్ బేతెల్(55), విరాట్ కోహ్లీ(62), రొమారియో షెపర్డ్(53) అద్భుతంగా రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. సీఎస్కే బౌలర్లలో మతీషా పతిరానా 3 వికెట్లు పడగొట్టగా, నూర్ అహ్మద్ ఒక వికెట్ తీసుకున్నాడు. అనంతరం 214 పరుగుల భారీ లక్ష్య ఛేదన చెన్నై సూపర్ కింగ్స్.. చివరి ఓవర్ వరకు పోరాడినా ఫలితం దక్కలేదు. సీఎస్కే నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేయగలిగింది. ఆయుష్ మాత్రే(94), రవీంద్ర జడేజా(77) సీఎస్కేను గెలిపించేందుకు పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. సీఎస్కే చివర్ ఓవర్‌లో 15 పరుగులు అవసరం కాగా.. యశ్ దయాల్ అద్భుతంగా బౌలింగ్ చేసి 12 పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఈ క్రమంలో రెండు పరుగుల తేడాతో సీఎస్కే విజయం సాధించింది. ఆర్సీబీ బౌలర్లలో లుంగి ఎంగిడి 3 వికెట్లు పడగొట్టగా.. యశ్ దయాల్, కృనాల్ పాండ్యా తలో వికెట్ పడగొట్టారు.

## హార్దిక్ పాండ్యా, ఆశిష్ నెహ్రాకు బీసీసీఐ బిగ్ షాక్!

ఐపీఎల్ 2025లో భాగంగా కీలక మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ ముంబై ఇండియన్స్ జట్టును 3 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 155 పరుగులు చేసింది. అనంతరం గుజరాత్ డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ తర్వాత ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు బీసీసీఐ భారీ జరిమానా విధించింది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా మరోసారి స్లో ఓవర్ రేట్ కు పాల్పడినట్లు తేలింది. దీని కారణంగా హార్దిక్ పాండ్యాకు రూ.24 లక్షల జరిమానా విధించబడింది. ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ జట్టు రెండోసారి స్లో ఓవర్ రేట్ నేరానికి పాల్పడింది. హార్దిక్ పాండ్యాకు జరిమానా విధించడం ఇది రెండోసారి. ఇది కాకుండా జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించబడింది. మరోవైపు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు గుజరాత్ టైటాన్స్ ప్రధాన కోచ్ ఆశిష్ నెహ్రాకు కూడా అతడి మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించబడింది. దీనితో పాటు ఈ నేరానికి నెహ్రాకు ఒక డీమెరిట్ పాయింట్ కూడా లభించింది. "ఆశిష్ నెహ్రా ఆర్టికల్ 2.20 కింద లెవల్ 1 నేరాన్ని అంగీకరించాడు. ఇది ఆట స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించడానికి సంబంధించినది. మ్యాచ్ రిఫరీ అనుమతిని అంగీకరించాడు." అని ఐపీఎల్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 155 పరుగులు చేసింది. ఆ తర్వాత వర్షం కారణంగా అంతరాయం కలిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ జట్టుకు డీఎల్ఎస్ పద్ధతి ప్రకారం 147 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశిచారు. గుజరాత్ 19 ఓవర్లలోనే సాధించింది. ఈ విజయంతో గుజరాత్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.





## ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలోనే జడేజా..!



ఐసీసీ  టెస్టు ర్యాంకింగ్స్ లో ఆల్ రౌండర్స్  జాబితాలో భారత స్టార్ స్పిన్నర్  రవీంద్ర జడేజా  తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఏకంగా 400 రేటింగ్ పాయింట్స్‌తో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. అయితే బంగ్లాదేశ్  క్రికెటర్ మెహిదీ హసన్ మిరాజ్ ( ఒక స్థానాన్ని మెరుగుపర్చుకుని రెండో స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ అఫీషియల్ వెబ్‌సైట్‌లో బుధవారం తాజా ర్యాంకింగ్స్‌ను పొందుపర్చారు. ఇటీవల జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో మిరాజ్ 116 పరుగులు రాబట్టడమేగాక, 15 వికెట్లు తీశాడు. దాంతో ఆల్‌రౌండర్స్ జాబితాలో అతను ఒక స్థానాన్ని మెరుగుపర్చుకున్నాడు. అంతేగాక రెండో టెస్టులో సెంచరీ ద్వారా మిరాజ్.. ఐసీసీ బ్యాటర్స్ జాబితాలో కూడా 8 స్థానాలు మెరుగుపర్చుకుని 55వ స్థానానికి చేరుకున్నాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జోయ్ రూట్ ఈసారి కూడా టాప్-20లో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే జింబాబ్వే లెఫ్ట్ హ్యాండర్ సీన్ విలియమ్స్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 19వ స్థానానికి చేరుకున్నాడు. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన షడ్మాన్ ఇస్లామ్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకుని 60వ స్థానానికి దూసుకెళ్లాడు. మిరాజ్ టెస్టు బౌలర్స్ విభాగంలో కూడా రెండు స్థానాలు మెరుపర్చుకుని 24వ స్థానానికి వెళ్లాడు.

## ధర్మో రక్షతి రక్షితః.. ఆపరేషన్ సిందూర్‌పై క్రికెటర్ల స్పందన






పెహల్‌గామ్ ఉగ్రదాడికి భారత్ ధీటుగా బదులిచ్చింది. ఉగ్రదాడి జరిగిన 15 రోజుల తర్వాత 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాయాదిదేశంపై మెరుపు దాడులు చేసింది. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత విరుచుకుపడింది. పాక్ ఆర్మీ, పౌరులకు ఎలాంటి నష్టం కలగకుండా ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. భారత్ ప్రతీకార చర్యకు దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్'పై సినీ, రాజకీయ, పారిశ్రామిక వేత్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు. పలువురు క్రికెటర్లు సైతం భారత్ చర్యను సమర్థించారు. భారత క్రికెట్ దిగ్గజాలు, ప్రస్తుత ఆటగాళ్లు సైన్యానికి మద్దతుగా నిలిచి 'జై హింద్' (ఏజీతి ఊతినిట), 'ధర్మో రక్షతి రక్షితః..', 'భారత మాతాకీ జై' అంటూ దేశభక్తిని చాటుకున్నారు. వీరేంద్ర సెహ్వాగ్, గౌతమ్ గంభీర్, ఆకాశ్ చోప్రా, సురేశ్ రైనా సహా పలువురు ఆటగాళ్లు సోషల్ మీడియా వేదికగా భారత సైన్యానికి మద్దతుగా పోస్టులు  పెడుతున్నారు.

## చరిత్ర సృష్టించిన గుజరాత్ టైటాన్స్

ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ జట్టు పాయింట్ల పట్టికలో మొదటి స్థానానికి చేరుకుంది. మంగళవారం రాత్రి గుజరాత్ టైటాన్స్ ఐదు సార్లు ఐపీఎల్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ జట్టుతో తలపడింది. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలోని ముంబై ఇండియన్స్ జట్టును 3 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ ఐపీఎల్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు ఆర్సీబీ, సీఎస్కే, ముంబై ఇండియన్స్ జట్లు కూడా ఇప్పటివరకు చేయలేని ఘనతను సాధించింది. ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్ జట్టు మంచి దూకుడుగా కనిపిస్తోంది. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచ్‌ల్లో గుజరాత్ 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. గుజరాత్ జట్టులోని టాప్-3 బ్యాటర్లు కూడా ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధిస్తున్నారు. ముంబై గుజరాత్ టైటాన్స్ ప్రత్యేక ఘనత సాధించింది. గుజరాత్‌కు చెందిన ముగ్గురు బ్యాటర్లు ఒకే ఐపీఎల్ సీజన్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేసిన రికార్డును కలిగి ఉన్నారు. ఇప్పటివరకు ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు ఆటగాళ్లు 500 కంటే ఎక్కువ పరుగులు సాధించడం ఎప్పుడూ చూడలేదు. ఈ ముగ్గురు ఆటగాళ్లలో సాయి సుదర్శన్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, జోస్ బట్లర్ ఉన్నారు. సాయి సుదర్శన్ ఇప్పటివరకు 509 పరుగులు, శుభ్‌మన్ గిల్ 508 పరుగులు, జోస్ బట్లర్ 500 పరుగులు సాధించారు. ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-5 బ్యాటర్లలో ముగ్గురు గుజరాత్ టైటాన్స్‌కు చెందిన వారే కావడం గమనార్హం. శుభ్‌మన్ గిల్ ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 46 బంతుల్లో 43 పరుగులు చేశాడు. దీని కారణంగా శుభ్‌మన్ గిల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపికయ్యాడు. గిల్ కాకుండా జోస్ బట్లర్ 30 పరుగులు చేశాడు.



## బంగాళాదుంపలు తెగ తింటున్నారా? ఆలూ అతిగా తింటే డేంజర్!



చాలామంది బంగాళాదుంపలను ఇష్టంగా తింటారు. బంగాళాదుంపలలో పోషకాలు ఉంటాయని అవి తింటే ఆరోగ్యంగా ఉంటామని భావిస్తారు. అయితే బంగాళదుంప తినడం వల్ల అనేక చెడు ప్రభావాలు కలుగుతాయని చెబుతున్నారు. బంగాళదుంపల్లో ఉండే పోషకాలు అధికంగా తీసుకుంటే మన ఆరోగ్యం పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయని అంటున్నారు. బంగాళాదుంపల్లో ఫుల్ పోషకాలు బంగాళదుంపలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ఎ6 వంటి ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇక వీటిని అధికంగా తీసుకోవడం చాలా హానికరం. ప్రతిరోజు బంగాళదుంప తినేవారు అనేక దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. బంగాళదుంపలు ఎక్కువగా తింటే ఒళ్ళు నొప్పులు, కాళ్ళు నొప్పులు వేధిస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు బంగాళాదుంపలు తినకుండా ఉంటేనే మంచిది బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల అవి రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి దోహదం చేస్తాయి. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ఇబ్బంది కలిగిస్తుంది. బ్లడ్ షుగర్ ను పెంచుతుంది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు బంగాళదుంపలను తినకుండా ఉంటేనే మంచిది. ఇక బంగాళాదుంపలను తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంది. బంగాళదుంపలలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తినడం వల్ల బరువు పెరుగుతారు. బంగాళాదుంపలతో జీర్ణ సమస్యలు ముఖ్యంగా వేయించిన, చీజ్ ఇతర పదార్థాలతో కలిపి తిన్న బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. కనుక వీటికి దూరంగా ఉంటేనే మంచిది . బంగాళదుంపలను ఎక్కువగా తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ ఏర్పడి తీవ్రంగా ఇబ్బంది పడతారు. బంగాళదుంపలను అధికంగా తీసుకోవడం వల్ల పోషకాల అసమతుల్యత ఏర్పడుతుంది. బంగాళాదుంపలతో రక్తపోటు ప్రమాదం బంగాళదుంపలలో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్నప్పటికీ వీటిలో మన శరీరానికి కావలసిన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు లేవు కనుక ఎక్కువగా తింటే అనారోగ్యమే . ఇక ముఖ్యంగా బంగాళదుంపలను వేయించి తినడం, చిప్స్ తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఇవి అధిక రక్తపోటుకు కారణం అవుతాయి. ముఖ్యంగా వేయించిన బంగాళదుంపలను తినడం చాలా ప్రమాదాలకు కారణం అవుతుంది.వీరు బంగాళాదుంపలకు దూరం ఉంటేనే బెస్ట్ కాబట్టి బంగాళదుంపలను ఎక్కువగా తినేవారు కాస్త తగ్గించుకుంటే మంచిది. డయాబెటిస్, బిపి వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు వాటిని పూర్తిగా తినకుండా ఉంటేనే మంచిది. కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు కూడా బంగాళాదుంపలకు దూరంగా ఉండాలి.


## బొప్పాయితో ఈ సీడ్స్ కలిపి తీసుకుంటే మీ శక్తి రెట్టింపు.. రెచ్చిపోతారు ఇక!



ఆరోగ్యంపై శ్రద్ధ చూపే ప్రతి ఒక్కరికీ ప్రకృతి ఎన్నో అద్భుతమైన వరాలను అందిస్తోంది. అలాంటి వాటిలో బొప్పాయి , చియా విత్తనాలు ముఖ్యమైనవి. ఇవి రెండూ విడివిడిగా ఎన్నో పోషక విలువలను కలిగి ఉంటాయి. మరి ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే మీ శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసా? ఇది నిజంగా ఒక అద్భుతమైన ఆరోగ్య కలయిక అని చెప్పవచ్చు! జీర్ణక్రియకు ఊతం: బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇక చియా విత్తనాల్లో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచడమే కాకుండా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. ఈ రెండూ కలిసి మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఆహారం నుండి పోషకాలు బాగా గ్రహించబడేలా చేస్తాయి. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గిపోతాయి. శక్తిని పెంచే సహజ వనరు: ఉదయం బొప్పాయి , చియా విత్తనాలను కలిపి తీసుకుంటే రోజంతా మీకు కావాల్సిన శక్తి లభిస్తుంది. బొప్పాయిలో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తినిస్తాయి. చియా విత్తనాల్లో ఉండే ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఆ శక్తిని ఎక్కువసేపు నిలబెడతాయి. దీంతో మీరు నీరసంగా అనిపించకుండా ఉత్సాహంగా ఉంటారు. బరువు తగ్గడానికి సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి ఈ కలయిక ఒక గొప్ప వరం. చియా విత్తనాలు నీటిని పీల్చుకొని కడుపులో ఉబ్బినట్లుగా అనిపిస్తాయి. దీనివల్ల ఎక్కువసేపు ఆకలి వేయదు, మీరు తక్కువ ఆహారం తీసుకుంటారు. బొప్పాయిలో ఉండే తక్కువ కేలరీలు , ఫైబర్ బరువు నియంత్రణకు తోడ్పడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: చియా విత్తనాల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ రెండూ కలిసి మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ సౌందర్యానికి మెరుగు: బొప్పాయిలో విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి యవ్వనంగా ఉంచడానికి సహాయపడతాయి. చియా విత్తనాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మానికి తేమను అందించి కాంతివంతంగా చేస్తాయి. ఎముకలను దృఢంగా చేస్తుంది: చియా విత్తనాల్లో కాల్షియం, ఫాస్పరస్ , మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా చేయడానికి, ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో ఉండే విటమిన్ కె కూడా ఎముకల ఆరోగ్యానికి తోడ్పడుతుంది రోజూ తింటే మీ శక్తి రెట్టింపు! ఈ అద్భుతమైన ప్రయోజనాలను పొందడానికి బొప్పాయి ముక్కలను, నానబెట్టిన చియా విత్తనాలను కలిపి నేరుగా తీసుకోవచ్చు లేదా స్మూతీస్, సలాడ్లలో కలుపుకొని తినవచ్చు. కాబట్టి, మీ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి బొప్పాయి, చియా విత్తనాలను మీ ఆహారంలో భాగంగా చేసుకోండి. ఇది మీ శరీరానికి అందించే ఒక అద్భుతమైన బహుమతి. అయితే, ఏదైనా కొత్త ఆహారాన్ని ప్రారంభించే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## వేసవిలో చర్మ సౌందర్యం కోసం చెయ్యాల్సిందిదే!!

వేసవికాలం రానే వచ్చింది. వేసవికాలం చెమట, చిరాకుతో చాలామంది ఇబ్బంది పడుతూ ఉంటారు. ఎండలో బయటకు వెళ్లి వచ్చినవారు చర్మ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అయితే వేసవికాలంలో ఎటువంటి చర్మ సమస్యలు వస్తాయి? చర్మ సంరక్షణ కోసం ఏం చేయాలి? వంటి అనేక వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చర్మ సంరక్షణ కోసం ఇలా చెయ్యండి వేసవికాలంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు చర్మాన్ని కాపాడుకోవాలి అని భావించేవారు సూర్యుని ఎండకు నేరుగా గురికాకుండా ఉండాలి. బయటకు వెళ్ళినప్పుడు సన్ స్క్రీన్ లోషన్స్ ఉపయోగించాలి. క్యాప్, గొడుగు, సన్ గ్లాసెస్ వంటివి ధరించాలి. అంతేకాదు ఎండాకాలం చర్మ సంరక్షణ కోసం తరచూ నీటిని తాగాలి. శరీరం డిహైడ్రేట్ కాకుండా కాపాడుకోవాలి. వేసవికాలం చర్మాన్ని కాపాడుకోవాలంటే ఇవి తప్పనిసరి శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకుంటే చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. చర్మ



ఆరోగ్యానికి తేలికపాటి మాయిశ్చరైజర్స్ ఉపయోగించాలి. చల్లని నీళ్లతో స్నానం చేయాలి. ఎండాకాలం రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కోవాలి. చెమట ఎక్కువగా పడుతున్న వారు రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి. వదులుగాను ఫ్రీగానూ ఉండే కాటన్ దుస్తులను ధరించాలి. ఇక ఎండాకాలంలో జిడ్డు,కారం ఉండే ఆహారాలకు దూరంగా ఉండాలి. ఈ ఆహారాలతో చర్మ సంరక్షణ విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. తాజా పండ్లను, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. ఇక రసాయనాలు ఎక్కువగా ఉండే సౌందర్య సాధనాలను ఉపయోగించకూడదు. చర్మానికి సరిపడే ఉత్పత్తులను మాత్రమే చర్మ సంరక్షణ కోసం వాడాలి. ఇక ఎండాకాలంలో ముఖం మీద వచ్చే మొటిమలను గిల్లటం, నొక్కటం వంటివి చేయకూడదు. అవి సెప్టిక్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

## రక్తపోటును నియంత్రించే సూపర్ ఫుడ్ ఇదొక్కటే.. రోజూ తింటే మీ శక్తి రెట్టింపు!

సగ్గుబియ్యం.. చాలామందికి ఇష్టమైన ఆహారం. వీటిని పాయసం, కిచిడీ, వడలు వంటి వివిధ రకాల వంటకాల్లో ఉపయోగిస్తారు. సగ్గుబియ్యం చూడటానికి తెల్లగా గుండ్రంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో పిండి పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. సగ్గుబియ్యం తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. శక్తిని పెంచుతుంది: సగ్గుబియ్యంలో పిండి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. శారీరక శ్రమ చేసేవారికి, క్రీడాకారులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నీరసంగా అనిపించినప్పుడు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీనిలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారికి ఇది ఒక మంచి ఆహారం. సగ్గుబియ్యం తేలికగా జీర్ణమవుతుంది. కాబట్టి కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. ం ఎముకలను బలంగా చేస్తుంది: సగ్గుబియ్యంలో కాల్షియం, ఐరన్ మరియు విటమిన్ కె వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలంగా చేయడానికి సహాయపడతాయి.



పిల్లలకు, వృద్ధులకు ఇది చాలా మంచి ఆహారం. ఎముకల సాంద్రతను పెంచడానికి సగ్గుబియ్యం ఉపయోగపడుతుంది. దీనిలో కేలరీలు అధికంగా ఉంటాయి. బరువు పెరగాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. బలహీనంగా ఉన్నవారు సగ్గుబియ్యంతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన బరువును పొందవచ్చు. రక్తపోటును నియంత్రిస్తుంది: సగ్గుబియ్యంలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఇది ఒక ఆరోగ్యకరమైన ఆహారం. ఇది రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా అవసరం. ఇది పుట్టబోయే బిడ్డలో జన్యుపరమైన లోపాలను నివారిస్తుంది. గర్భిణీ స్త్రీలు సగ్గుబియ్యంతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు.

## ఈ అలవాట్లను మార్చుకోకపోతే.. డాక్టర్లు కూడా మిమ్మల్ని రక్షించలేరు!

బరువు పెరగడం అనేది చాలా మందిని వేధించే సమస్య. కొందరికి ఇది ఆరోగ్య సమస్యల కారణంగా సంభవించినప్పటికీ, ఎక్కువ మందికి వారి రోజువారీ అలవాట్లే ప్రధాన కారణం. మనం చేసే చిన్న చిన్న పొరపాట్లు, నిర్లక్ష్యంగా తీసుకునే ఆహారం, జీవనశైలిలో మార్పులు క్రమంగా మన బరువును పెంచుకుంటూ పోతాయి. ఈ బరువు పెంచే అలవాట్లను గుర్తిస్తే, మనం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు. జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్: మొదటగా ఆహారం విషయానికి వస్తే, చాలా మంది సమయం లేకపోవడం లేదా ఇతర కారణాల వల్ల సరైన ఆహారం తీసుకోరు. దీనికి బదులుగా జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ లేదా అధిక కేలరీలు ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకుంటారు. పిజ్జాలు, బర్గర్లు, ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహారాల్లో కేలరీలు, కొవ్వులు , చక్కెరలు అధికంగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోయినా, అధిక మొత్తంలో కేలరీలు మాత్రం చేరుతాయి. ఇది క్రమంగా బరువు పెరగడానికి దారితీస్తుంది.భోజనం చేసే వేళల్లో మార్పులు: తరువాత, చాలా మందికి భోజనం చేసే వేళలు కూడా సరిగా ఉండవు. ఒకరోజు ఉదయం 8 గంటలకు తింటే, మరోరోజు 11 గంటలకు తినడం వల్ల జీర్ణక్రియ వ్యవస్థ గందరగోళానికి గురవుతుంది. అంతేకాకుండా, చాలా మంది రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేస్తారు. రాత్రిపూట జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది కాబట్టి, ఆహారం సరిగ్గా జీర్ణం కాక కొవ్వుగా మారే అవకాశం ఉంది. నిద్రపోయే ముందు భారీగా తినడం కూడా బరువు పెరగడానికి ఒక ముఖ్య కారణం. శీతల పానీయాలు: ఇక పానీయాల విషయానికి వస్తే, చాలా మంది శీతల పానీయాలు, చక్కెర కలిపిన జ్యూస్‌లు , ఇతర తీపి పానీయాలను ఎక్కువగా తాగుతారు. వీటిలో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి, కానీ పోషక విలువలు మాత్రం శూన్యం. వీటిని తాగడం వల్ల కడుపు నిండిన భావన కలగదు, కానీ శరీరానికి మాత్రం అధిక మొత్తంలో చక్కెర చేరుతుంది. ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీసి, బరువు పెరగడానికి కారణమవుతుంది. నీరు తక్కువగా తాగడం కూడా బరువు పెంచే అలవాట్లలో ఒకటి. నీరు జీవక్రియను మెరుగుపరచడానికి మరియు ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుంది. కాబట్టి, తగినంత నీరు తాగకపోతే శరీరం డీహైడ్రేషన్‌కు గురవ్వడమే కాకుండా, బరువు కూడా పెరిగే అవకాశం ఉంది. చాలా మంది శారీరక శ్రమ లేని జీవితాన్ని గడుపుతున్నారు. రోజంతా కూర్చొని పనిచేయడం, వ్యాయామం చేయకపోవడం వల్ల శరీరంలో కేలరీలు ఖర్చు కావు , కొవ్వు పేరుకుపోతుంది. టీవీ చూడటం లేదా మొబైల్‌తో గడపడం వంటి నిశ్చలమైన కార్యకలాపాలకు ఎక్కువ సమయం కేటాయించడం కూడా బరువు పెంచే అలవాటే. కనీసం రోజుకు 30 నిమిషాలైనా వ్యాయామం చేయడం లేదా నడవడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం రోజూ తింటే మీ శక్తి రెట్టింపు! " నిద్రలేమి హార్మోన్ల సమతుల్యత: నిద్ర సరిగా పోకపోవడం కూడా బరువు పెరగడానికి ఒక కారణం. నిద్రలేమి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది, దీనివల్ల ఆకలి నియంత్రణ తప్పుతుంది మరియు ఎక్కువ తినాలనిపిస్తుంది. తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఒత్తిడి కూడా పెరుగుతుంది, ఇది కూడా బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి, రోజుకు కనీసం 7-8 గంటలు నిద్రపోవడం చాలా అవసరం. అధిక ఒత్తిడి: ఒత్తిడి కూడా బరువు పెంచే ఒక ముఖ్యమైన అంశం. చాలా మంది ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఎక్కువగా తింటారు, ముఖ్యంగా తీపి మరియు కొవ్వు పదార్థాలను. దీన్నే "ఎమోషనల్ ఈటింగ్" అంటారు. ఒత్తిడి సమయంలో విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ కూడా బరువు పెరగడానికి సహాయపడుతుంది. కాబట్టి, ఒత్తిడిని నిర్వహించడం మరియు ఆరోగ్యకరమైన మార్గాల్లో దానిని తగ్గించుకోవడం చాలా ముఖ్యం. ఈ బరువు పెంచే అలవాట్లను గుర్తించి, వాటిని క్రమంగా మార్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన బరువును కాపాడుకోవచ్చు మరియు అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, సరైన వేళలకు భోజనం చేయడం, తగినంత నీరు తాగడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం ఆరోగ్యకరమైన జీవితానికి పునాదులు. ఈ మంచి అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా మీరు మీ బరువును నియంత్రించడమే కాకుండా, మరింత ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారు.






# హిట్ 3 బాక్సాఫీస్.. అనుకున్నట్లే టార్గెట్ ఫినిష్ చేసిన అర్జున్ సర్కార్!



: ఇటీవల టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వరుస ఫ్లాప్‌లు చూసింది. అయితే నాని నటించిన 'హిట్ 3: ది థర్డ్ కేస్' సినిమా ఇండస్ట్రీకి ఊపిరి పోసింది. శైలేష్ కొలను డైరెక్షన్‌లో వచ్చిన ఈ క్రైమ్ థ్రిల్లర్, మే 1 రిలీజై, ఆరు రోజుల్లోనే అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ సాధించి టాలీవుడ్‌కు కొత్త జోష్ తెచ్చింది. ఈ సినిమా వరల్డ్‌వైడ్ రూ. 100 కోట్ల మార్క్‌ను దాటడం టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఇటీవలి కాలంలో సినిమాలు ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించడంలో విఫలమవుతున్న సమయంలో, 'హిట్ 3' సక్సెస్ ఇండస్ట్రీకి ఊరటనిచ్చింది. సినిమా 'ఎ' సెన్సార్ తో రావడం, ఫ్యామిలీ ఆడియన్స్, చిన్న పిల్లలు దూరంగా ఉండాలని ముందే చెప్పడం రిస్క్‌గా భావించినా, 'హిట్ 3' అద్భుతమైన కలెక్షన్స్ సాధించింది. యూత్, మాస్ ఆడియన్స్‌ను ఎక్కువగా ఆకర్షించడంతో సినిమా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్లింది. నాని ఇంటెన్స్ ఐపీఎస్ రోల్, హాలీవుడ్ స్టైల్ యాక్షన్ సీన్స్, సస్పెన్స్ ఎలిమెంట్స్ కూడా యూత్‌ను థియేటర్లకు రప్పించాయి. ఈ రిస్క్ తీసుకున్నా సినిమా సక్సెస్ నాని స్టార్‌డమ్‌ను మరోసారి నిరూపించింది. సినిమా తొలి వీకెండ్‌ను పక్కాగా ఉపయోగించుకుంది. దాదాపు అన్ని ఏరియాల్లో మంచి కలెక్షన్స్ సాధించి డిస్ట్రిబ్యూటర్స్‌ను సంతోషపరిచింది. నైజాం, ఉత్తరాంధ్ర, ఓవర్సీస్ మార్కెట్స్‌లో సినిమా ఇప్పటికే లాభాల జోన్‌లోకి చేరింది. హైదరాబాద్‌లో హౌస్‌ఫుల్ షోలతో దూసుకెళ్లిన ఈ సినిమా, ఆంధ్రప్రదేశ్‌లో కూడా బుకింగ్స్ జోరుగా సాగాయి. డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమా విజయంతో ఫుల్ హ్యాపీగా ఉ న్నట్లు సమాచారం. ఇక 'హిట్ 3' ఇండియాలోనే కాదు, అమెరికాలో కూడా భారీ కలెక్షన్స్ అందుకుంటోంది. నార్త్ అమెరికాలో ఈ సినిమా $2 మిలియన్ (రూ. 16.8 కోట్లు) మార్క్‌ను దాటింది. ఈ రేంజ్‌లో వసూళ్లు సాధించడం నాని కెరీర్‌లో మూడోసారి, అది కూడా వరుసగా మూడో హిట్‌గా నిలిచింది. అమెరికాలో బ్రేక్ ఈవెన్ టార్గెట్ పెద్దగానే ఉన్నా, సినిమా ఆ మార్క్‌ను సులువుగా దాటేసింది. ఎన్‌ఆర్‌ఐ ఆడియన్స్‌ను ఆకర్షించడంలో నాని సత్తా మరోసారి రుజువైంది.ఆరు రోజుల్లో అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ సాధించిన 'హిట్ 3', టోటల్‌గా రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ సినిమా నైజం ఏరియాలో ఇప్పటికి మంచి ఆక్యుపెన్సీ సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ ధరలు పెరిగినప్పటికీ, యూత్, మాస్ ఆడియన్స్ సపోర్ట్‌తో సినిమా దూసుకెళ్లింది. ఈ సినిమా ఓవర్సీస్‌లో కూడా లాభాల జోన్‌లోకి చేరడం నాని స్టార్‌డమ్‌ను చాటుతోంది. 2025లో సాలిడ్ హిట్‌లలో 'హిట్ 3' ఒకటిగా నిలిచింది. వీకెండ్ తర్వాత కూడా సినిమా మంచి ఆక్యుపెన్సీతో కొనసాగుతోందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.



# పవన్ కళ్యాణ్ లైనప్ లో మరో సినిమా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు మళ్ళీ వరుసగా గుడ్ న్యూస్ లు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తూనే, సినిమాలతో బిజీగా ఉన్న పవన్ తన లైనప్‌లో ఐదు భారీ ప్రాజెక్ట్‌లను రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 'హరిహర వీరమల్లు పార్ట్ 1', 'ఓజీ పార్ట్ 1', 'ఉస్తాద్ భగత్ సింగ్', 'హరిహర వీరమల్లు పార్ట్ 2', 'ఓజీ పార్ట్ 2' సినిమాలతో అభిమానులకు ఫుల్ ట్రీట్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నాడు. ం పవన్ తీసుకున్న అడ్వాన్స్ లు రెమ్యునరేషన్స్ కారణంగా ఈ లైనప్ ను కచ్చితంగా పూర్తి చేయాల్సిందే. ఇక ఈ సినిమాలతో పాటు మరో డైరెక్టర్‌తో కొత్త సినిమా గురించి కూడా టాక్ నడుస్తోంది. 'హరిహర వీరమల్లు' సినిమా షూటింగ్ ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం పార్ట్ 1 రిలీజ్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురుచూస్తున్నారు. క్రిష్ జగర్లమూడి, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో 17వ శతాబ్దం మొఘల్ సామ్రాజ్య నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమా, రిలీజ్ డేట్‌పై అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. జూన్ 14న రిలీజ్ చేసే అవకాశం ఉంది ఇక సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా కూడా రెండు భాగాలుగా రాబోతోంది. 'ఓజీ పార్ట్ 1'లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ రోల్‌లో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు ముగింపు దశలో ఉంది. ఈ సినిమా రిలీజ్ డేట్‌పై కూడా అభిమానులు ఆసక్తిగా ఉన్నారు. ఇక 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోంది. ఈ సినిమాలో పవన్ ఓ రిజల్యూట్ కాప్ రోల్‌లో కనిపించనున్నాడు. ఈ సినిమా కూడా షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమాల మధ్యలో పవన్ కళ్యాణ్ మరో డైరెక్టర్‌తో కొత్త సినిమా చేయబోతున్నట్లు టాక్ నడుస్తోంది. నిర్మాత రామ్ తళ్లూరి మూడేళ్ళ క్రితమే పవన్ కు అడ్వాన్స్ ఇచ్చారు. అసలైతే సురేందర్ రెడ్డితో సినిమా చేయాలి. కానీ ఆ కాంబినేషన్ కుదరలేదు. ఇక నిర్మాత మరో దర్శకుడిని వెతికే పనిలో పడ్డారు. కచ్చితంగా పవన్ తో సినిమా చేయాలి అనే ఆలోచనలో ఆయన ఉ న్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రాజెక్ట్ గురించి ఇంకా అధికారిక వివరాలు రాలేదు, కానీ ఈ వార్త అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. పవన్ రాజకీయ బాధ్యతల మధ్య సినిమాలకు సమయం కేటాయించడం కష్టమైనా, మాట ఇచ్చిన నిర్మాత కోసం ఈ కొత్త ప్రాజెక్ట్‌ను సైన్ చేసే అవకాశం ఉందని సమాచారం. పవన్ కళ్యాణ్ ఈ లైనప్‌తో బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి సిద్ధమవుతున్నాడు. 'హరిహర వీరమల్లు' పార్ట్ 2, 'ఓజీ' పార్ట్ 2 సినిమాలు కూడా అభిమానులకు భారీ ట్రీట్ ఇవ్వనున్నాయి. ఈ సినిమాలతో పవన్ మరోసారి తన స్టార్‌డమ్‌ను స్ట్రాంగ్ గా హైలెట్ చేసే అవకాశం ఉంది.



# వెంకీ అట్లూరి.. ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడు!

టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరికి ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. రీసెంట్ గా లక్కీ భాస్కర్ మూవీతో ఆయన మంచి హిట్ ను అందుకున్నారు. మాలీవుడ్ స్టార్ నటుడు దుల్కర్ సల్మాన్ లీడ్ రోల్ లో యాక్ట్ చేసిన ఆ సినిమాతో అందరినీ మెప్పించారు. తన టాలెంట్ తో మరోసారి సినీ ప్రియులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు కోలీవుడ్ స్టార్ సూర్యతో వర్క్ చేస్తున్నారు. ఆ విషయాన్ని కొద్ది రోజుల క్రితం సూర్యనే వెల్లడించారు. తన రీసెంట్ మూవీ రెట్రో ప్రమోషనల్ ఈవెంట్ లో వెంకీ అట్లూరితో సినిమా చేస్తున్నట్లు తెలిపారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత నాగవంశీ నిర్మించనున్నట్లు కూడా అప్డేట్ ఇచ్చారు సూర్య. దీంతో ఇప్పటికే ఆ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో వెంకీ అట్లూరి తన అప్ కమింగ్ ప్రాజెక్టులపై మాట్లాడారు. తన నెక్స్ట్ మూవీ.. డైరెక్టర్ కోలీవుడ్ సినిమా అని తెలిపారు. ఆ సమయంలో హోస్ట్.. ఆ ప్రాజెక్ట్ సూర్యతోపాటు ధనుష్ కూడా యాక్ట్ చేస్తున్నారని విన్నాం.. నిజమేనా అని అడిగారు. దీంతో ఒక వారంలో మూవీ అప్డేట్ వస్తుందని తెలిపారు. ఆ సినిమా తన డ్రీమ్ ప్రాజెక్ట్ ను కూడా చెప్పారు. ప్రస్తుతం సూర్య.. ఆర్జే బాలాజీతో వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. అదే సమయంలో వెంకీ అట్లూరి ప్రాజెక్టును కూడా పారలల్ గా కంప్లీట్ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ధనుష్.. అటు నటుడిగా.. ఇటు నిర్మాతగా బిజీగా ఉన్నారు. ఇప్పుడు పలు సినిమాలను పూర్తి చేస్తున్నారు. అదే సమయంలో వెంకీ అట్లూరితో సార్ సినిమాకు



గాను వర్క్ చేసిన విషయం తెలిసిందే. ఆ మూవీతో వేరే లెవెల్ హిట్ అందుకున్నారు. తమిళం, తెలుగు.. రెండు భాషల్లో కూడా సార్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు మరోసారి సూర్య సినిమాలో ధనుష్ నటిస్తున్నారా అని హోస్ట్ అడగడంతో అంతా షాకవుతున్నారు. తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన ఆ మూవీ కోసం వెంకీ అట్లూరి ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్లు ఉన్నారని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్స్ పెడుతున్నారు. మరోసారి తన టాలెంట్ తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం పక్కాలా అనిపిస్తుందని చెబుతున్నారు. మరి చూడాలి వెంకీ అట్లూరి ఏం చేస్తారో.. ఎలాంటి అప్డేట్ ఇస్తారో..

# ఇవానాతో యంగ్ హీరో లిప్ కిస్!



యంగ్ హీరో శ్రీవిష్ణు సినిమాలంటే ఎలా ఉంటాయో చెప్పాల్సిన పనిలేదు. ఆయన అన్నీ డిసెంట్ సినిమా లు..పాత్రలే పోషిస్తుంటాడు. హీరోయిన్లతో రొమాంటిక్ సన్నివేశాలు...పెదవి ముద్దులు...ఇంటిమేట్ సన్నివేశాలు లాంటివి ఉండవు. కథని నమ్మి సినిమా చేస్తాడు తప్ప అందులో అసభ్యత కొరుకోడు. ఇప్పటి వరకూ శ్రీవిష్ణు సినిమాలు చూస్తే ఈ సంగతి క్లియర్ గా అర్థమవుతుంది. అయితే 'సింగిల్' సినిమా కోసం శ్రీవిష్ణు రూల్స్ బ్రేక్ చేసినట్లు వినిపిస్తుంది. శ్రీవిష్ణు హీరోగా 'సింగిల్' చిత్రం తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఇందులో ఇవానా, కేతిక శర్మ నాయికలుగా నటించారు. ఆద్యంతం వినో దాత్మకంగా తెరకెక్కించిన చిత్రమిది. అయితే ఇందులో కొన్ని రొమాంటిక్ సన్నివేశాలకు దర్శకుడు ఛాన్స్ తీసుకన్నాడట. దీనిలో భాగంగా ఓ సన్నివేశంలో ఇవానా– శ్రీవిష్ణు మధ్య గాఢమైన పెదవి ముద్దు సన్ని వేశం ఒకటుందట.అక్కడ సీన్ డిమాండ్ చేయడంతో ఈ ముద్దు సన్నివేశం పెట్టినట్లు వినిపిస్తుంది. ఇదే నిజమైతే థియేటర్లో కాక మామూలుగా ఉండదు. ఎందుకంటే ఆ ముద్దు సన్నివేశలో నటించింది ఇవానా? ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉంది. ఇవానా అంటే తెలుగు కుర్రాళ్లు అసాధారణమైన అభిమానం చూపిస్తారు. 'లవ్ టుడే' అనే డబ్బింగ్ సినిమాతోనే ఈ రేంజ్ లో ఫాలోయింగ్ ఏర్పడింది. అందులో డబుల్ మీనింగ్ డైలాగులు... బూతు సంభాషణలతో అమ్మడు బాగా దగ్గరైంది. అలాంటి బ్యూటీ పెదవి ముద్దులో నటించిందంటే? థియేటర్లలో అల్లకల్లోలం జరిగిపోదు. ఇవానాకున్న ఈ ఫాలోయింగ్ని ఎన్ క్యాష్ చేసుకుందామనే దర్శకుడు ఇలా ప్లాన్ చేసాడా? ఏంటి? మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాల్సి ఉంది.

# శ్రీ విష్ణు, సమంత సినిమాలకు గోల్డెన్ ఛాన్స్

పండగ సీజన్ల తర్వాత టాలీవుడ్ లో ఎక్కువగా సినిమాలు, కలెక్షన్లు వచ్చే సీజన్ సమ్మర్ సీజనే. స్కూళ్లకు, కాలేజీలకు సెలవులు ఉండటంతో ఫ్యామిలీ మొత్తం కలిసి సినిమాకు వెళ్లాలనుకునే వారు ఎక్కువ. మామూలు రోజుల్లో ఒక టికెట్ వచ్చే దగ్గర, సమ్మర్ లో మూడు నాలుగు టికెట్స్ రావడమంటే కలెక్షన్లలో ఎంతో తేడా వస్తుందని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ ఏడాది ఆల్రెడీ సమ్మర్ హాలిడేస్ సీజన్ స్టార్ట్ అయిపోయింది. నేచురల్ స్టార్ నాని ఈసారి మే ను ఎంతో గ్రాండ్ గా స్టార్ట్ చేశాడు. మే 1న రిలీజైన హిట్3 సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను రాబడుతుంది. హిట్ 3 ఇప్పటికే సెకండ్ వీక్ లోకి




ఎంటరైంది. ఇదిలా ఉంటే ఈ వారం బాక్సాఫీస్ వద్ద రెండు సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి.అందులో ఒకటి శ్రీవిష్ణు సింగిల్ కాగా రెండోది సమంత నిర్మించిన మొదటి సినిమా శుభం. ఈ రెండు సినిమాలు మే 9న రిలీజ్ కానున్నాయి. అందులో శ్రీవిష్ణు సింగిల్ సినిమా రొమాంటిక్ కామెడీ తో పాటూ యూత్‌ఫుల్ ఎంటర్టైనర్ అని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ఈ సినిమాకు శ్రీవిష్ణు చేస్తున్న డిఫరెంట్ ప్రమోషన్స్ కూడా యూత్ ను ఎట్రాక్ట్ చేస్తున్నాయి. ఇక సమంత శుభంతో నిర్మాతగా ఎంట్రీ ఇస్తున్న సినిమా కావడంతో ఆల్రెడీ దీనిపై మంచి బజ్ ఉంది. చిన్న బడ్జెట్ తో రూపొందిన ఈ హర్రర్ డ్రామాలో సమంత కూడా ఓ గెస్ట్ రోల్ చేస్తోంది. టీవీ సీరియల్స్ పై డైరెక్టర్ ప్రవీణ్ కండ్రేగుల చేసిన ప్రయత్నం అందరినీ నవ్విస్తుందని, శుభం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ఎంతో నమ్మకంగా ఉంది. అయితే మే 9న రిలీజ్ కానున్న శ్రీవిష్ణు సింగిల్ సినిమాకీ, సమంత శుభం సినిమాకీ ఓ పెద్ద అడ్వాంటేజ్ ఉంది. ఈ వారం ఇవి రెండు కాకుండా మరే సినిమాలూ రావడం లేదు. దానికి తోడు నెక్స్ట్ వీక్ ఎలాంటి థియేట్రికల్ రిలీజ్‌లూ లేవు. విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ వచ్చే వరకు ఈ రెండు సినిమాలకు ఫ్రీ గ్రౌండ్ దొరుకుతుంది. కాబట్టి సినిమాలకు మంచి టాక్ రావడమే లేటు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**